స్థాపితము 1926 రిజిస్టరు నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 242 : : హైదరాబాద్, శనివారము 16 - 9 - 1961 : : 4 పేజీలు 7 నయాపైసలు

101520

కాంతికిరణం ఉచ్చస్థాయి

న్యూయార్కు, సెప్టెంబర్ 15

కాంతికిరణం ఉచ్చస్థాయిని మిషిగన్ యూనివర్సిటీ పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్తలు తొలిసారిగా చూడగలిగారు. కాంతిని ఇతోధిక శక్తిమంతముగా చేసే పరికరం లాసర్‌ను ఇటీవల వీరు కనిపెట్టారు. భూమికిచేరే సూర్యకాంతికంటే [illegible] కోట్లరెట్లు శక్తిమంతమయిన కాంతిని ఈ లాసర్ పరిసరింప చేయగలదు. శాస్త్రీయ విజయంతో పాటు ఈ పై స్థాయి (టివర్ టోన్) కాంతి మూలముగా కమ్యూనికేషన్‌లలో నూతన విధానాల ఏర్పాటు చేయ వీలవుతుంది.

బుధగ్రహంనుంచి వచ్చే రేడియో సంకేతాలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 15

సూర్యునికి అతి దగ్గరగా ఉన్న బుధగ్రహంనుంచి [illegible] వస్తున్న రేడియో సంకేతాలను మిషిగన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు కనిపెట్టారు. మరోనాలుగు గ్రహాలు- శుక్రుడు, కుజుడు, గురుడు, శని నుంచి వచ్చే ఇలాంటి సంకేతాలను కూడా కనిపెట్టారు. బెర్కిలీ (కాలిఫోర్నియా)లో జరిగిన ఇంటర్నేషనల్ అస్ట్రానామికల్ యూనియన్ తాలూకు 11వ జనరల్ అసెంబ్లీలో డాక్టర్లు డబ్ల్యు. ఇ. హోవార్డు, ఏ. హెచ్. బారెట్, ఎఫ్. టి. హాడాక్ తెలియచేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు అభివృద్ధికి బృహత్‌పథకం

కేంద్రానికి అందచేయ బోర్డు సంకల్పం

హైద్రాబాదు, సెప్టెం 15

రు. 91.12 కోట్లతో నిర్మింపబడే నాగార్జునసాగర్ ప్రాజెక్టు అభివృద్ధికయి సమగ్రమయిన దీర్ఘకాలిక బృహత్ పథకాన్ని సిద్ధంచేయుటకునాగార్జునసాగర్ కంట్రోలుబోర్డు నిర్ణయించింది. ఈబోర్డుసమావేశంముఖ్యమంత్రిశ్రీసంజీవయ్యఅధ్యక్షతనజర్గింది

ఇట్టి పథకాన్ని సిద్ధంచేసి కేంద్రానికి అందించడంవల్ల ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని సమస్యలు అదిబాగా అవగాహన చేసుకోవడానికి వీలవుతుందని భావింపబడుతున్నది.

ఈ ప్రాజెక్టుపయి ఇప్పటి వరకు రు. 42 కోట్లు ఖర్చుచేయబడినవి. ఇందులో రు. 22. 67 కోట్లు డామ్ నిర్మాణంపయి రు. 19 కోట్లు కాలువల ప్రత్యక్షంపయిన వ్యయమైంది. 1961-62 లో ఈ ప్రాజెక్టుకై రాష్ట్రప్రభుత్వము రు. 9 కోట్లు కేటాయించింది.

ఈ ప్రాజెక్టు నిర్మాణప్రగతి సమీక్షించి బోర్డు తన సంతృప్తిని ప్రకటించింది.

శ్రీ సేన్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, సెప్టెం 15

లావోస్ అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్ సేన్ భారత ప్రభుత్వముతో సంప్రదింపులకై నిన్న న్యూఢిల్లీకి వచ్చారు. వచ్చే వారంలో ఢిల్లీమీదుగా ప్రయాణము చేయనున్న అమెరికా సంచార రాయబారి ఆవరిల్ హారిమన్ ఢిల్లీలో ఆగి లావోస్ పరిస్థితిపై ప్రధాని నెహ్రూతోను, రక్షణ మంత్రి కృష్ణమీనన్‌తోను కూడా చర్చిస్తాడట.

హారిమన్ ఢిల్లీకి వచ్చేముందు రంగూన్‌లో ప్రిన్స్ సౌవన్న ఫౌమాను కూడకలిసిమాట్లాడగలరని తెలుస్తున్నది

కృశ్చేవ్-కెన్నడీలకన్నముందుగా

గ్రోమికో, రస్క్-సమావేశంలో బెర్లిన్ చర్చలు

సమితిసర్వసభ్య సమావేశం సందర్భంగా ప్రాతిపదిక ఏర్పాటయ్యే అవకాశం

మాస్కో, సెప్టెంబర్ 15

జర్మనీ, బెర్లిన్ తదితరసమస్యలపై రష్యావిదేశాంగమంత్రి ఆండ్రీగ్రోమికో, అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌తోమంతనాలకు సంసిద్ధంగానే ఉన్నట్లు గత రాత్రి ప్రకటించ బడింది. పరస్పర చర్చలకు కెన్నడీ, కృశ్చేవ్‌లు కూడా సుముఖత్వాన్ని వెల్లడించారు. అయితే తమ చర్చలకన్న ముందు ఉభయ విదేశాంగ మంత్రులూ సమావేశమై చర్చించాలని కెన్నడీ సూచించాడు.

కెన్నడీ సూచన అనంతరమే గ్రోమికో సంసిద్ధత మాస్కో నుండి గత రాత్రి ప్రకటించ బడింది. సమితి సర్వసభ్య సమావేశానికి రష్యా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించగల గ్రోమికో సమితి సమావేశాల సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌తో చర్చలకుపూనుకోగలడట

నిన్ననే వాషింగ్టన్‌లో బెర్లిన్‌సమస్యపై బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమజర్మనీ అమెరికాల విదేశాంగ మంత్రులు చర్చలుజరుపడం ప్రారంభించినమ్మట యీ గ్రోమికో - రస్క్ చర్చలవార్త మాస్కోనుండి వెలువడింది.

జర్మనీసమస్య పరిష్కారానికి ఎప్పుడయినా సరే సమావేశానికి తన ప్రభుత్వం సంసిద్ధమేననీ అయితే ఈచర్చలు జర్మన్ శాంతిసంధిని ఆలస్యం చేయడానికి సాధనంగా మారడము కూడదనీ కూడా రష్యాప్రధాని నికితాకృశ్చేవ్ నిన్న ఒక ప్రకటనలో తెలిపాడు. బ్రస్సెల్స్‌లో నిన్న ప్రారంభమయిన ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ సమావేశానికి కృశ్చేవ్ పంపిన సందేశంలో ఆ అభిప్రాయం తెలుపబడింది.

...—

"ప్రత్యాక్ష ప్రణాళిక" ననుసరించి వెలువడిన మొదటి సంపుటి "పెండ్లివరీక్షు" ఆవిష్కరణోత్సవము ఆదివారం, సెప్టెంబరు 17, సాయంత్రము గం. 4 30 లకు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయములో. శ్రీ డా దివాకర్ల వెంకటావధాని అధ్యక్షతన జరుగుంది.

శ్రీ విశ్వేశ్వరయ్యకు 101 ఏండ్లు

బెంగుళూరు, సెప్టెం 15

డా॥ ఎం. విశ్వేశ్వరయ్యకు నేటికి 101 సంవత్సరాలు. వాణిజ్యవ్యాపారములలోని ప్రముఖులు మైసూర్ రాష్ట్ర మంత్రులు నేడు వీరి గృహానికి వచ్చి తమ అభినందనల అందజేశారు.

—...

టర్కీలో మరణ దండనలు

ఇస్తాంబుల్, సెప్టెం 15

టర్కీ మాజీ అధ్యక్షుడు గెలాల్ బయర్, మాజీప్రధాని మెండెరస్‌లకు ప్రత్యేక న్యాయస్థానం మరణదండన విధించింది. మరో ఎనిమిది మంది మాజీ ప్రభుత్వ ఉద్యోగులకు గూడ మరణదండన విధింపబడింది.

1200 అసెంబ్లీ స్థానాలకు సోషలిస్టుపార్టీ పోటీ

ఫైజాబాద్, సెప్టెం 15

సోషలిస్టుపార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు మొన్న ఇక్కడ సమావేశమై 1200 అసెంబ్లీ స్థానాలకు, 200 లోకసభ స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించింది అఖిలభారత ప్రాతిపదికపై పార్టీ పరిగణనకు కృషిచేయడానికి కూడా నిర్ణయించబడింది.

హంగెరీ ప్రధానిగా జానోస్‌కాదర్

వియెన్నా, సెప్టెం 15

హంగెరీ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి జానోస్ కాదర్ మొన్న ప్రధాని పదవిని డా॥ ఫెరంక్ మానిక్ నుండి స్వీకరించాడని బుడాపెస్టు రేడియో ప్రకటించింది. కాదర్, కృశ్చేవ్‌కు అతిసన్నిహితుడు.

—...

ఇండోనీషియా విదేశాంగమంత్రి మాస్కో ప్రయాణం

కృశ్చేవ్‌తో చర్చకు ప్రెసిడెంట్ సుకర్నో ఏర్పాటు

న్యూయార్కు, సెప్టెం 15

ఇండోనీషియాఅధ్యక్షుడు సుకర్నో ఆదేశముపై ప్రత్యేక చర్చలనిమిత్తం అకస్మాత్తుగా యీరాత్రి బయలుదేరిన ఇండోనీషియా విదేశాంగమంత్రి సుబాంద్రియో మాస్కో వెళ్ళుతున్నాడు. ఆయన సోమవారంనాడు రష్యా ప్రధాని కృశ్చేవ్‌ను కలిసి చర్చలు జరుపుతాడు.

ఈ చర్చలు శాంతి ప్రయోజనాల నిమిత్తము ఏర్పాటు చేస్తున్నానని సుకర్నో గత రాత్రి విలేఖరులకు తెలిపాడు. నిన్న సుకర్నో అమెరికా అధ్యక్షుడు కెన్నడీతోను ఐక్యరాజ్యసమితిలోని అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు అడ్లాయ్‌స్టీవెన్సన్‌తోను చర్చలు జరిపిన అనంతరము సుబాంద్రియో మాస్కో ప్రయాణాన్ని గురించి తెలియ జరిచాడు.

కటాంగా పోరాటం:

సమితి ప్రతినిధిని కలవడానికి షోంబే సంసిద్ధత?

పరిస్థితుల ప్రాబల్యం వల్లనే సైనిక చర్య జరిగిందని దాగ్ హామర్షెల్డు ప్రకటన

ఉభయ సేనలకు మధ్యతీవ్ర సంఘర్షణ

ఎలిజబెత్‌విల్లి, సెప్టెంబరు 15

గత రెండు దినాలుగా ఐక్యరాజ్య సమితి సేనలతో పోరాడుతున్న కటాంగా సేనలకు నాయకుడు కటాంగా అధ్యక్షుడునైన మోసే షోంబే ఎలిజబెత్‌విల్ లోని సమితి అధికారి కోనార్ ఓబ్రీన్‌ను కలిసి మంతనాలు జరుపడానికి ఇష్టపడుకున్నట్లు ఎలిజబెత్‌విల్ నుండి సమితి సైన్యాధ్యక్ష వర్గం ప్రకటించింది.

కటాంగాలో సమితి సేనలు సైనిక చర్యను ప్రారంభించగానే షోంబే ఎక్కడికో పరారీ అయిపోయాడు. పైగా గత రాత్రి షోంబే ఒక రేడియో ప్రసంగం ద్వారా తాను సమితిసేనలపై కటాంగా సేనల పోరాటాన్ని నడుపుతూ ఎలిజబెత్‌విల్‌లోనే ఉన్నానని కటాంగా ప్రభుత్వం లొంగిపోలేదనీ లేదా తాను పరారీకాలేదనీ ప్రసారంచేసినట్లు తెలుస్తున్నది విదేశాల్లోని రేడియోల ప్రసారాలన్ని ఖండిస్తూ షోంబే కటాంగా ప్రభుత్వం కటాంగా ప్రజల మధ్యనే ఉన్నట్లు అన్నాడట.

కటాంగాలో ఒక ఆసుపత్రిని అయుధాగారంగా మార్చుకొని సమితి విమానాలు వస్తుండడాన్ని కటాంగా డాక్టర్లు నిరసిస్తూ గతరాత్రి ఒక ప్రకటన చేశారట కూడా.

హామర్షెల్డు ప్రకటన

కటాంగాలోని విదేశీ శక్తులపై సమితి సైనిక చర్యలు తీసుకొనే వరకూ పరిస్థితులు వెళ్ళాయనీ పరిస్థితుల ప్రోద్బలంవల్లనే సమితి చర్య తప్పనిసరైందనీ ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి దాగ్ హామర్షెల్డు ఒక ప్రకటనలో తెలిపాడు.

కటాంగాలోని తీవ్ర పరిస్థితుల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ బెల్జియం విదేశాంగ మంత్రి పాల్ హెన్రిస్పాక్ పంపిన ఒక సందేశానికి జవాబిస్తూ హామర్షెల్డు యీ అభిప్రాయం వెల్లడించినట్లు తెలుస్తున్నది.

కటాంగాలోని ఐరోపీయులు వారి కుటుంబాలు క్షేమంగానే ఉన్నాయని సమితి అధికారి ప్రకటించారు కూడా.

కటాంగాలో సమితి సైనిక చర్య విజయవంతమైనట్లే ఐక్యరాజ్య సమితి కేంద్రంలో అభిజ్ఞులు భావిస్తున్నారు- అయితే ఇప్పటికీ కూడా పోరాటం కొనసాగుతున్నందుకు మాత్రం కొంత ఆందోళన వెలువరించబడుతున్నది. ఐక్యరాజ్యసమితి తీసుకున్న చర్యపట్ల బ్రిటన్ ప్రాముఖ్యం తెలిపిందిగాని ఆ అభిప్రాయాన్ని మరెవ్వరూ బలపరచకపోవడంకూడా అభిజ్ఞులు గమనించారు.

జోడాట్‌విల్ వద్ద పోరాటం

ఎలిజబెత్‌విల్‌కు ఆగ్నేయంగా 80 మైళ్ల దూరాన ఉన్న జోడాట్‌విల్ లోకూడా సమితిలోని ఐరిష్ సేనలకు కటాంగా సేనలకు మధ్య తీవ్ర పోరాటము జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఎలిజబెత్‌విల్ నుండి సమితి సైన్యాధ్యక్షవర్గం సహాయం పంపినప్పటికీ వాటిని మధ్యలో కటాంగాదళాలు నిలిపివేసినట్లు తెలియవచ్చింది.

లియోపాల్డువిల్‌లో సమితిఉన్నత కార్యదర్శి సైనిక సలహాదారు బ్రిగేడియర్ ఇంద్రజిత్ రిఖ్యేతో సమితి ఉన్నత కార్యదర్శి దాగ్ హామర్షెల్డు నిరంతర చర్చలు కొనసాగిస్తున్నాడు. సమితి చర్యకు దక్షిణాఫ్రికా కూడా ప్రాతికూల్యం తెలిపింది. అయితే దీనికి వర్ణవివక్షత విధానం మూల కారణమనికూడా అభిజ్ఞులు భావిస్తున్నారు. రోడీషియా అధికార వర్గానికి, దక్షిణాఫ్రికాకు ఐక్యరాజ్య సమితి అంటే ఆఫ్రేషియా రాజ్యాల ఆధిపత్య సంస్థ అనే భావం ఉన్నందున యీప్రాతికూల్యము ప్రకటింపబడుతున్నట్లు తెలుస్తున్నది.

కేంద్ర కాంగో పరిపాలనా ప్రతినిధి

సమితి దళాలచే ఆక్రమింపబడుతున్న కటాంగాలో కేంద్ర కాంగో ప్రభుత్వం తరఫున పరిపాలనాధికారాన్ని చేపట్టడానికి ఎగిడీ బాక్లీ-డేవిడ్సన్ నియమింపబడ్డాడు. ఈతడు లుముంబా వర్గీయుడు. ఇప్పటివరకూ కటాంగా రాష్ట్రం పాశ్చాత్యానుకూల రాష్ట్రంగా ఉన్నందున లుముంబా వర్గీయు ఇప్పుడు దాని పరిపాలనాధికారి కావడం పాశ్చాత్య రాజ్యాల్లో కొంత నిస్పృహకు కారణం కాగలదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

సమితి ఐరిష్ దళాలతో పోరడడానికి వెయ్యిమంది కొండజాతి వీరుల్ని కటాంగా ప్రభుత్వం నియోగించినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. జోడాట్‌విల్ ప్రాంతపు పోరాటంలో కనీసం ఐదుగురు ఐరిష్ సైనికులు చనిపోయారని తెలుస్తున్నది. చనిపోయిన వారిసంఖ్య ఇంకా ఎక్కువేనని ఎలిజబెత్ విల్‌లో అధికారులు భావిస్తున్నారు.

ఎలిజబెత్ విల్‌లో కూడా ఇరుపక్షాలవారూ తీవ్రంగాపోరాడుతూనే ఉన్నారని నేడు వార్తలందుతున్నాయి సమితి సైన్యాధ్యక్ష వర్గం కటాంగాలో సమితి బలాన్ని ఎక్కువ చేయడానికి ప్రయత్నాలుచేస్తూ అదనపు దళాల్ని తెస్తున్నది.

సమితిపై దాడికిఐరోపీయుల నాయకత్వం

కటాంగా దళాలతో కలిసి 30, 40 మంది ఐరోపీయులు పనిచేస్తున్నట్లు వారు సమితిపై తిరుగుబాటుకు కటాంగా దళాలకు నాయకత్వము వహిస్తున్నట్లు తెలియవస్తున్నదికూడా.

ఎలిజబెత్‌విల్ పోస్టాఫీసును మాత్రం భారతసేనలు కాపాడుతూనే ఉన్నాయి. రేడియో స్టేషన్‌నుండి సమితి సేనలు కటాంగా సేనలతిరుగుదాడి అనంతరం ఖాళీచేయవలసివచ్చిందట. 21 మంది పోలీసుల శవాలు రేడియో స్టేషన్ వెలుపల పడి ఉన్నాయట.

వేలాది కటాంగా దళాలు ఎలిజబెత్‌విల్‌కు ప్రయాణమై వస్తున్నట్లు కటాంగా వర్గాలు చెబుతున్నాయి.

అమెరికా మద్దతు

కటాంగాపై సమితి చర్యను అమెరికా పూర్తిగా బలపరుస్తున్నట్లు వాషింగ్‌టన్ నుండి అభిజ్ఞరాజకీయ వర్గాలవారు తెలుపుతున్నారు. కాంగో సుస్థిరతకు కాంగోసమైక్యత అవసరమని అమెరికా స్టేట్ శాఖ ప్రకటించి ఉంది. షోంబేకు ఏమీమద్దతు ఇవ్వకుండా కేంద్ర కాంగో ప్రభుత్వములో కటాంగాప్రధానపాత్రవహించడం అవసరమనిస్టేట్ శాఖపేర్కొన్నది

సమితి సైనికులపై కటాంగా విమాన దాడి

లియోపాల్డువిల్లి, సెప్టెం 15

జాడాట్ విల్లివద్ద కటాంగా దళాలతో పోరాడుతున్న సమితి ఐరిష్ సైనికులపై కటాంగా ఫైటర్ విమాన మొకటి రెండు బాంబుల వేసింది. జాడాట్‌విల్లికి వివిధ స్థావరాల నుండి సమితిసైనికులు పంపబడుతున్నారు. కటాంగా హైకమిషనర్‌గా కాంగో కేంద్ర ప్రభుత్వంచే నియమింపబడిన ఎగిడి బాక్లి డేవిడ్‌సన్ ఎలిజబత్ విల్లికి వచ్చాడు.

కటాంగా నాయకుడు షోంబే ఎలిజబత్‌విల్లికి తిరిగివచ్చి తన నివాస గృహంలో చేరాడని కటాంగా సైనికులచే ఆదిరక్షింపబడుతున్నదని తెలుస్తున్నది.

కోరుకొండలోని సైనిక పాఠశాల

రు. 26 లక్షల మేరకు ప్రభుత్వ ఆర్థికసహాయం

హైద్రాబాదు, సెప్టెం 15

విజయనగరం సమీపంలోని కోరుకొండలో ప్రారంభించబడే సైనిక పాఠశాలకు సాన్‌రికరింగ్ ఖర్చుల క్రింద రూ. 26 లక్షలను రాష్ట్ర మంత్రి మండలి నేడు మంజూరుచేసింది. మంత్రి మండలి సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యఅధ్యక్షతవహించారు.

విజయనగరం మహారాజ కుమార్ సర్ విజయా పాఠశాల కొరకు విరాళముగా యిచ్చిన సౌధాన్ని అభివృద్ధి చేయుటకయి యీ మొత్తం వినియోగించబడుతుంది. ఈ విద్యాసంస్థలో ప్రస్తుతానికి 2 వందలమందికి ప్రవేశం కల్పించబడుతుంది. తర్వాత యీ సంఖ్యను 5వందలకు పెంచటం జరుగుతుంది ఇందులో చేరేవారి వయస్సు 11 నుంచి 17 యేండ్ల మధ్యవుండాలి. దీనిలో చేరేవిద్యార్థులకు వారి ప్రతిభనుబట్టే ప్రవేశం యివ్వబడుతుంది. ఈ సందర్భంలో కులమత తెగలకు సంబంధించిన వివక్షత చూపబడదు.

ఈ పాఠశాలలో వున్న సీట్లలో 25 శాతము యితర రాష్ట్రములకు చెందిన విద్యార్థులకు ప్రత్యేకించబడతాయి మిగిలిన 75 శాతము యీ రాష్ట్రానికి చెందిన పిల్లలకు యివ్వబడతాయి. ఇందులోచేరిన ప్రతిపిల్లవాడు సంస్థకు వార్షిక జీతం క్రింద రూ 19 వందలు చెల్లించవలసివుంటుంది ఈ సయినిక పాఠశాలకు తొలి ప్రిన్సిపాల్‌గా భారత నౌకాదళ అధికారి నౌకరిని నియమించటం జరుగుతుంది.

పబ్లిక్ స్కూలు పద్ధతులలో యీ సంస్థ నిర్వహించ బడుతుందని ఇక్కడ చేరు విద్యార్థులకు గుర్రపు స్వారీ, ఈదుట, కేంబ్రిడ్జి ఇండియన్ పబ్లిక్ స్కూళ్ల పరీక్షలలోను తర్ఫీదు యివ్వబడుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. యీ సంస్థలోని విద్యార్థులకు అఖిలభారత స్థాయికి చెందిన విశాలదృక్పథం అలవడుటకు యితర రాష్ట్రములకు చెందిన విద్యార్థులకు దీనిలో ప్రవేశం కల్పించ బడుతుంది.

ఈ పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యలో 25 శాతమునకు కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ స్కాలరు షిప్పులను మంజూరు చేస్తుంది. మూడు లక్షల రూపాయల రికరింగ్ ఖర్చుతో యీ సంస్థ ప్రారంభమవుతుంది.

బాలికల పాలిటెక్నిక్ సంస్థకు భవనము నిర్మించుటకయి గాంధీ భవన్‌ను ఆక్రమించిన 4 ఎకరాల భూమిని ఎగ్జిబిషన్ సొసైటీకి రాష్ట్ర మంత్రిమండలి మంజూరు చేసింది ప్రస్తుతం ఈ పాలిటెక్నిక్ సంస్థ ఎగ్జిబిషన్ ఆవరణలోని తాత్కాలిక భవనంలో నేర్పాటు చేయబడివున్నది. మంత్రి మండలి మంజూరు చేసినభూమి రూ లక్షలువిలువచేస్తుంది

హైద్రాబాద్ ఫ్లయింగ్ క్లబ్బుకు యీ సంవత్సరం వచ్చే సంవత్సరము నాన్ రికరింగ్ ఖర్చుల క్రింద 50 వేలు, క్లబ్బుకున్న విమానాల సంఖ్యను 2 నుంచి నాలుగుకు పెంచడానికి వర్కుషాపు ప్రారంభించడానికి శక్తి లేనందున మరో 5 ఏండ్లపాటు ఏటా రూ. 40 వేలు యివ్వడానికి రాష్ట్ర మంత్రివర్గం నిశ్చయించింది

వాణిజ్య పారిశ్రామిక రంగాలలో మార్కెట్ కమిటీలు

ప్రముఖస్థాన మాక్రమిస్తాయని వ్యవసాయశాఖ మంత్రి ఆశాభావం

హైదరాబాదు, సెప్టెంబరు 15

మార్కెట్ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు శాఖాధికారుల రెండురోజుల సమావేశాన్ని రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నిన్న ప్రారంభించారు.

ఉభయశాసనసభలకు చెందినసెలెక్టు కమిటీ ముందు వున్న రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తి పశుగ్రాసమార్కెట్ బిల్లును పరిశీలించుటకై యీసమావేశమే ర్పాటు చేయబడినది. బిల్లును రూపొందించుటకు అవసరమయ్యే నిబంధనలు మొదలైన వాటిని యీ సమావేశంలో సూచించటం జరుగుతుంది.

సమావేశ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చేసిన ప్రసంగంలో వ్యవసాయ కూలీలకు కనీస ప్రాతిపదిక వేతనాలను నిర్ణయించటం జరిగిందన్నారు.

ఎరువులు వ్యవసాయమునకు అవసరమయ్యే వస్తువుల ధరలు పెరిగినందువల్ల రైతులు పండించేపంటలకు సరియైన ప్రతిఫలం రాబట్టుటకై తగు చర్యలు తీసుకోబడ్డాయని వీనిదృష్ట్యా యే ర్పాటైన క్రమబద్ధమైనమార్కెట్లు నెలకొల్పుటకు వ్యవధి తీసుకొంటుందని ఆయనపేర్కొన్నారు.

రాష్ట్రంలోని మార్కెట్ సంస్థ వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యఆడవులు, కుటీరపరిశ్రమలు సహకార శాఖలకు సంబంధించిన ఒకకేంద్రఎజన్సి సంస్థగా మాత్రమే కాక ఉత్పత్తికి సంబంధించిన ప్రణాళిక కార్యక్రమాలను పరిశీలించి (మార్కెటు పరిస్థితులను అవగతం చేసుకొని) నిర్ణయించుటలో వాటికిసలహాలిచ్చి సహకరించుటద్వారా పారిశ్రామిక, వాణిజ్య రంగాలకు సంబంధించిన భోగట్టాను తెలుపగల సమాచార కేంద్రంగా రూపొందే రోజురాగలదన్న ఆశాభావాన్ని వ్యవసాయ మంత్రి వ్యక్తం చేశారు.

మార్కెటు తీరుతెన్నులు, వినిమయ చార్జ (కొనుగోలుచార్జు) ప్రాధాన్యం మొదలైనవాటిని గురించి సమగ్రమైన శాస్త్రీయ పరిశోధన జరుగవలసిన అవసరమున్నదని ఆయన అన్నారు. సమావేశానికి రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఐ. జె. నాయుడు అధ్యక్షత వహించారు. ఆయన చేసిన ప్రసంగంలో క్రమబద్ధం చేయబడ్డ యీ మార్కెట్లు సమర్థంగా పనిచేయవలసిన అవసరమున్నదన్నారు. రేపు రాబోయే బిల్లుకు అవసరమయ్యే రూల్సును సమావేశంలో సూచించటం జరుగుతుందని వీటిని అమలు పరచటంపై యీమార్కెట్లు పనిచేయుట మాధారపడివుంటుందన్నఅభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఈకార్యక్రమం ప్రారంభం కావటానికి ముందు వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ డి, విశ్వనాథరెడ్డి వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి సమావేశానికి హాజరైన ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. ఆరాష్ట్ర మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ యం ఏ. జేగ్. వందనసమర్పణ చేశారు.

అంబాలా గురుద్వారాపై పోలీసులదాడి

లోన ప్రవేశించి 20మంది అరెస్టు

అంబాలా, సెప్టెం 15

ఇక్కడి మంజీ సాహెబ్ గురుద్వారాలోకిపోలీసులు బలవంతంగా ప్రవేశించి 20 మంది అకాలీలను అరెస్టు చేశారు. అరెస్టు చేయబడిన వారిలో సంత్‌జగత్‌సింగ్ నిర్మలకలరు, వీరు అంబాలాజిల్లా అకాలీదళ ఉపాధ్యక్షుడు. అంబాలా పట్టణంలో గ్రాండ్‌ట్రంక్ రోడ్డుపైగల ఈ గురుద్వారాను తొలుత పోలీసులు చుట్టివేశారు దాదాపు 20 మంది పోలీస్ అదుపులోనికి తీసుకోబడినటులభావింపబడుతున్నది

గురుద్వార పరిబంధక కమిటీ అధ్యక్షుని కథనాన్ని అనుసరించి పోలీసులు కొన్ని పత్రాలుగూడా వశపరచుకున్నారు.

ఈ వార్త వ్యాపించగానే షరాఫ్ బజారులోని కొన్ని దుకాణాలు మూయబడినవి. పోలీసుల చర్యకునిరసనను తెలుపుతూ సిక్కుస్త్రీలుపిల్లలు ఊరేగింపు తీశారు. రెండు నెలల కొరకు అంబాలాలో 144 సెక్షన్ పరిధిలో పెట్టబడింది.

గాలిగూడా మార్కండేయ భక్తసమాజంపద్ద నేటి రాత్రి 9 గంటలకు శ్రీ లక్ష్మీనారాయణ భాగవతార్ గారిచే "పద్మవ్యూహం" హరికథ చెప్పబడుతుంది.

బదరీనాథ్-కేదార్‌నాథ్ దేవాలయాలకు ఉద్యానవనాలు

నైనిటాల్, సెప్టెం 15

హిమాలయ పర్వతాల్లోని బదరీనాథ్ - కేదార్ నాథ్ దేవాలయాల చుట్టూ చక్కగా తీర్చి కట్టబడిఉన్న తోటలను అభివృద్ధి పరచేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టింది. యాత్రికులమార్గాలలో త్రాగునీటి సదుపాయాలు, ఆరోగ్యానికి సంబంధించిన అనేక సదుపాయాలు కూడా కలిగించేందుకు వీరు ప్రయత్నం చేస్తున్నారు. (నెహెన్)

తారాసింగ్ సూర్యదేవ్‌ల స్థితి

అమృతసర్, సెప్టెం 15

తారాసింగ్‌కు మోకాలి బాధవల్ల నేడు కొంత రక్తం స్రవించి బలహీనముగా ఉన్నాడు. పరిస్థితి యథాప్రకారం ఆందోళనకరంగానే ఉన్నది.

యోగిరాజ్ సూర్యదేవ్ స్థితి గూడా ఆందోళన కరముగానే ఉన్నది.

ఘట్కేసర్‌లో వైమానిక శిక్షణ పాఠశాల

కేంద్ర ప్రభుత్వంచే త్వరలో యేర్పాటు

హైదరాబాదు, సెప్టెం 15

హైదరాబాదుకు 20 మైళ్ళ దూరములో వున్న ఘట్కేసర్ లో వైమానిక శిక్షణ పాఠశాలను రు. 15 కోట్ల ఖర్చుతో త్వరలో నెలకొల్పుటకు భారతప్రభుత్వము నిశ్చయించింది

కొత్తగా యేర్పాటు చేయబోయే యీ పాఠశాలకు 11 వేల యకరాల భూమి అవసరమై వున్నది. ఈ సందర్భములో 8 వేల యకరాల భూమిని ఉచితంగా యివ్వడానికి రాష్ట్రప్రభుత్వము అంగీకరించింది. మిగిలిన 8 వేల యకరాల స్థలాన్ని వైమానిక శాఖాధికారులు రు. 50లక్షలకు ఖరీదు చేస్తారు. ఈ శిక్షణా సంస్థను ప్రారంభించిన కారణాన దీనిలో పని చేయుటకు ఘట్కేసర్‌కు రాగల 7 వేల కుటుంబాలకు గృహవసతి చూపవలసి వుంది. (ఎ ఎస్. ఎస్.)

అక్టోబర్ 1న గుర్రపు పందాలు

ప్రధాని జాతీయ సహాయతా నిధికై

హైద్రాబాదు, సెప్టెం 15

ప్రధాని జాతీయ సహాయతా నిధికయి సికింద్రాబాదు రేస్ క్లబ్ అక్టోబరు 1వ తేదిన ప్రత్యేక "రేస్"ను ఏర్పాటు చేస్తున్నది.

ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య కప్‌ను బహూకరిస్తారు. ఆ రోజు ఖర్చులు పోను గుర్రపు పందెములపైవచ్చిన డబ్బు ప్రధాని జాతీయ సహాయతా నిధికయి యివ్వబడుతుంది.

చిమ్‌కో
బేబీ గ్రైప్ వాటర్
పిల్లల ఆరోగ్యమునకు నూతన పద్ధతి.
పసి పిల్లలకు సామాన్యముగా ఆపాదించు అన్ని విధములైన రోగములు వెంటనే నివారించ బడుటకు సరైన పాళ్ళలో తయారు చేయబడిన చింకో బేబీ గ్రైప్ వాటర్‌ను వాడండి.
తయారు చేయువారు:
ఎ. పి. ఐ. ప్రయివేట్ లిమిటెడ్ మద్రాస్
చిమ్‌కో కార్పొరేషన్
చింకో ట్రేడ్‌మార్క్ యజమానులు
మహబూబ్‌గంజ్, హైద్రాబాద్ (ఆం. ప్ర)
ప్రఖ్యాత కెమిస్టులు, జనరల్ మర్చంట్స్‌వద్ద లభించును.

గిడ్డంగుల సిబ్బందికి శిక్షణ

ఈ యేడాది 160 మందికి

న్యూఢిల్లీ, సెప్టెం 15

కేంద్ర గిడ్డంగి కార్పొరేషను గిడ్డంగుల సిబ్బందికీ, సాంకేతిక సహాయకులకూ నిర్వహిస్తున్న రెండు నెలల శిక్షణ తరగతులు ఇక్కడ ప్రారంభమయ్యాయి. కేంద్ర కార్పొరేషనుకూ, పంజాబు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, పశ్చిమ బెంగాలు, రాజస్థాన్, అస్సాం రాష్ట్రాల గిడ్డంగి కార్పొరేషన్‌లకూ చెందిన 87 మంది శిక్షణార్థులు తొలి జట్టుకు సమకును భద్రంగా నిలవడానికే విధానము. మార్కెటింగు, బ్యాంకింగు, సహకార, తత్సంబంధ విషయాలలో అక్టోబరు 16 వరకూ శిక్షణ గరుపుతారు. వివిధ రాష్ట్ర కార్పొరేషనులూ, సహకార సంఘాలలో పని చేసే వారికీ, ప్రైవేటు వ్యక్తులకూ మొత్తం 82 మంది అభ్యర్థులుగల రెండవ జట్టుకు శిక్షణ అక్టోబరు 9 వ తేదీన ప్రారంభమవుతుంది. కేంద్ర కార్పొరేషనూ, రాష్ట్రాల కార్పొరేషనులూ దేశంలో నెలకొల్పుతున్న గిడ్డంగులలో యీ కొత్త గిడ్డంగి సిబ్బందిని, సాంకేతిక సహాయకులనూ నియమిస్తారు. ఈ కార్పొరేషను ఇంత వరకూ నిర్వహించిన అయిదు తరగతులలో సుమారు 400మందికి తర్ఫీదు ఇచ్చారు.

ఈ శిక్షణవల్ల పూర్తి లాభాన్ని పొంది ప్రైవేటు వ్యక్తులు స్థాపించే సరుకుల నిలవ సౌకర్యాలకన్న యీ గిడ్డంగి పథకమే మేలనీ, ఎక్కువ సౌకర్యమనీ ప్రజలకు నిరూపించాలనే యీ శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ కేంద్ర గిడ్డంగి కార్పొరేషను అధ్యక్షులైన, కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ బి. వి. ఘోష్ శిక్షణార్థులను ఉద్బోధించారు. అంతకుముందు కేంద్ర గిడ్డంగి కార్పొరేషను మేనేజింగు డైరెక్టరు శ్రీ డి. సి. దాస్ ఘోష్‌కు స్వాగతం చెప్పారు.

—...

నదీలోయ ప్రాజెక్టులకు యు.ఎస్. ఋణం

న్యూఢిల్లీ, సెప్టెం 15

తుంబల్, వాగార్జునసాగర్, కోసి, భద్రా, తుంగభద్రా నదీలోయ ప్రాజెక్టులకు యు.యస్.డి.ఎ. పథకం క్రింద 45 కోట్ల ఋణాన్ని ఇస్తున్నది. ఉపందర్శంగా మొన్నటి సదస్సుపై ఉభయ పక్షాల మధ్య సంతకాలు జరిగాయి.

అమెరికా భారతదేశానికి సరఫరా చేసిన ఆహారధాన్యాల అమ్మకముపై వచ్చే డబ్బుతో ఈ ఋణం ఇవ్వబడుతున్నది. దీన్ని తిరిగిరూపాయలలోనే చెల్లించవచ్చును.

పోలీసుల్ని గాభరా పెట్టిన మృత దేహాలు

హైదరాబాద్, సెప్టెం 15

ఫలక్‌నూమా సమీపములోని ఒక గుట్టలో ఐదు మృత కళేబరాలు లభించడముతో నగర పోలీసులు కొంత అలజడి చెందారు. ఆ కళేబరాల్లో రెండు స్త్రీలవి.

దారిన పోతున్నవాళ్ళు చూసి ఆ గుట్టలో కళేబరాలున్నట్లు పోలీసులకు తెలిపారు పోలీసుఅధికారులు వెళ్లారు. పోలీసు సర్జన్ డా॥ భూషణరావు కూడా వెళ్ళి పరిశీలించారు. పరిశీలన తర్వాతఆ కళేబరాలీదక్షట్లుఉన్నట్లు డా॥ భూషణరావు తెలిపారు. ఈ కళేబరాలు వైద్య విద్యార్థులు తమ శవ పరీక్షలకై వాడుకొని ఖననం కోసం కాలేజి కంట్రాక్టరుకు అప్పజెప్పారట ఆవిషయము తేలిన విమ్మట పోలీసులు 'అమ్మయ్య' అనుకున్నారు.

మీ పిల్లలను ఆదుపులో పెట్టండి

ఒక వేళ వారు పుస్తకమును 15 ఇంచుల ఎడముగా పెట్టి చదువు అభ్యాసముగలవారైన లేక అధికముగా వంగి వ్రాయువారైనా మరియు దూరపు వస్తువులను కండ్లు కిట్టించి చూచువారైన లేక దీపమును యెదురుగా పెట్టి చదువు వ్రాయువారైన యీ పద్ధతుల వల్ల కండ్ల చూపులకు నష్టము కలుగును. అట్టి పిల్లలకు కాల్షియం లేక పాలు అధికంగా వాడండి. మరియు వెంటనే ఏ నేత్ర పరీక్షకునితోనైన పరీక్ష చేయించండి.

మేనేజర్ బోరూం:

డాక్టర్ లుఖ్మాన్

(నేత్ర పరీక్షకులు)

జనతా ఆప్టీషియన్

నిజాంపాలెరోడ్,

ఫోన్: నం. 5141. హైదరాబాద్

స్త్రీలకు వద్దా యేర్పాటు కలదు.

కంటి తోడు కొనువారి

నుంచి ఫీసు వసూలు చేయబడదు.

క్లర్క సం॥ భాద్రపద శు॥ షష్ఠి
వ 3-4 అనూరాధ రా 11-33
తె.వ 5-12 నుంచి
(శాలివాహన శకము: 1883)
16-9-1961 శనివారము

"రాగ పరిలిప్తమానస
యోగంబున నింద్రి
యంబు లుల్లసితములై
భోగులగుట యుడిపిన
నపరాగత సంసారదుర్వి
రామము సేయున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

16 సెప్టెంబర్ 1961

శనివారము

సమితి - కటాంగా

-ఎల్ ఛీరా-

ఈ యేడాది ప్రారంభంనుండి కాంగో సమస్య సమితికి కొరకరాని కొయ్యగా తయారైన విషయం ఎల్లరెరిగినదే. కాంగోలో ఐరోపా దేశాలకు, పాశ్చాత్య దేశాలకు ఉన్న ప్రయోజనాలు దెబ్బతినడంతో కాంగో సమస్య తాడోపేడో తేలక నానుడు బేరమైపోయింది. కొంతవరకూ యీ సమస్య ఐక్యరాజ్య సమితి గౌరవప్రతిష్ఠలను ప్రశ్నించే సమస్యగా కూడా తయారైందనవచ్చు.

అసలు కాంగో సమస్య ప్రారంభమైనప్పటినుండీ అక్కడి పరిస్థితులు ఇదమిత్థ స్వరూపం బైటపడడంలేదు. ఒక ఋణం క్రితం వచ్చిన వార్త మరోఋణానికి మారిపోదన్న నమ్మకం ఏమీ ఉండని వాతావరణంలో కాంగో వ్యవహారం నడుస్తున్నది. లుముంబా హత్య అనంతరం కొన్నాళ్ళు సేనాని మొబుటు హవాయం సాగింది, అది తిరిగి కాంగోఅధ్యక్షుడు కసావుబూకు దత్తమైంది. కటాంగా అధ్యక్షుడు మోసే షోంబేకు కాంగో కేంద్ర ప్రభుత్వానికీ మధ్య సంప్రదింపులు సాగినప్పటికీ అవి కృతకంగానే నడిచాయి. షోంబే ఎన్నో ఒప్పందాలు చేసుకొని ఎన్నో వాగ్దానాలుచేసి చెరనుండి విడివడి తన రాజధాని ఎలిజబెత్‌విల్‌కు పోయినవెంటనే తన కటాంగా స్వతంత్ర ప్రతిపత్తిని పునః ప్రతిష్ఠించడం సహించరాని విషయమే. కాంగోయేకాదు, ఏదేశమైనప్పటికీ ఏ రాష్ట్రాని కారాష్ట్రం స్వతంత్ర ప్రతిపత్తిని ప్రకటిస్తే దాని భవిష్యత్తు అంతర్యుద్ధం కాక మరేమిటి? కాబట్టి కాంగో సమైక్యతకు కటాంగా లొంగుబాటు అత్యవసర విషయమే. భద్రతా మండలి అవసరమైతే కటాంగామీద సైనిక చర్య జరుపవచ్చునని కూడా తీర్మానించి ఉండడం అప్పట్లో సమితి శ్రేయఃకాములందరకూ హర్షదాయకమే అయింది. అయితే ఆ తీర్మానాన్ని అమలు జరుపడానికి సమితి ఇన్నాళ్లు ఆలస్యం చేయడంవల్ల షోంబే మరింత బలపడి ఉండవచ్చు. ఇప్పటికైనా ధైర్యంచూపి సమితి కటాంగా మీద కాంగో కేంద్ర ప్రభుత్వాభ్యర్థన ననుసరించి సైనికచర్యతీసుకోడం ముదావహమే. కాని సమితి అంటే కిసిసిఉన్న దక్షిణాఫ్రికావంటి రాజ్యాలు, దక్షిణాఫ్రికా అంటే లోలోపల సానుభూతిఉన్న బ్రిటన్‌వంటి రాజ్యాలూ మినహాయిస్తే సమితి చర్యను వ్యతిరేకిస్తున్న వారె వరూలేరు. అమెరికా కూడా సమితి చర్యను బలపరచడం ఒక శుభ పరిణామమే. సమితి తీసుకున్న యీ ధైర్యవంతమైన చర్యనుబలపరచడంతప్ప ఇప్పట్లో సమితి గౌరవ ప్రతిష్ఠల్ని కాపాడడానికి మరో మార్గంలేదు.

కటాంగాలో ఇప్పుడు సుకుల సమరం సాగుతున్నది. సమితి సేనల్లో ప్రపంచ రాజ్యాల దళాలన్నీఉన్నాయి. అంటే కటాంగా రాష్ట్రం ప్రపంచ ప్రజాభిప్రాయంతోనే పోరాడుతున్నట్లే అర్థం. కటాంగా అధ్యక్షుడు షోంబే నాగరక మానవ ప్రవర్తనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాడు. లియోపాల్డ్‌విల్‌కు సంప్రదింపులకు రమ్మంటే ఆతడు నిరాకరించాడు. బహుశా ఆతనిని అక్కడ నిర్బంధిస్తారన్న అనుమానం ఉండవచ్చు. అసలు షోంబేతో చర్చలవల్ల యేమీ ప్రయోజనం ఉండదని ఆతని గత ప్రవర్తన ఋజువుపరుస్తూనే ఉంది. ప్రస్తుతం కటాంగాలో యుద్ధం ప్రజ్వలిస్తూంటే షోంబే పరారైపోయినట్లు వార్త వచ్చింది. మళ్ళీ సమితి ప్రతినిధితో చర్చలకు షోంబే సంసిద్ధంగానే ఉన్నట్లు ఇంకో వార్త వెల్లడి అయింది. మరో రేడియో ప్రసారంద్వారా షోంబే తాను గాని, కటాంగా ప్రభుత్వంగాని పరారీ కాలేదనీ ప్రజలమధ్యనే ఉండి సమితితో పోరాటాన్ని సాగిస్తున్నామనీ ప్రకటించినట్లు కూడా వార్త. కాంగోసమస్య ప్రారంభమైన నాటినుండి అక్కడినుండి వెల్వడే వార్తలకు ఒక స్థిరత్వం ఉండడంలేదు. మేమీ సంపాదకీయాన్ని ప్రారంభించినప్పుడున్న పరిస్థితి సంపాదకీయం ముగించే సమయానికి ఉండకపోవచ్చు.

ఇంత అస్థిమిత అంతర్యుద్ధ పరిస్థితిలోఉన్న కాంగోలో కాంగో అభివృద్ధి నిమిత్తం కటాంగాను విలీనపరచడం అవశ్యకం ఈ పనికి పూనుకున్న ఐక్యరాజ్య సమితిని బలపరచడం కన్న కాంగో సమస్యా పరిష్కారానికి మరోవిధానం అవలంబించడం సమితిని అగౌరవపరచడమే అవుతుంది. స్వార్థ ప్రయోజనాలకు, కూటమి ఆధిక్యాలకు ప్రాధాన్యమిచ్చే నేటి ప్రపంచ ప్రధాన రాజ్యాలు సమితిని తమ ప్రయోజనాలు ప్రాబల్యాలకోసం అగౌరవపరచడానికికూడా సిద్ధపడవచ్చుగాక. అటువంటి అవకాశానికి తావివ్వకుండా సమితి ఉన్నతకార్యదర్శి హామ్మర్‌షెల్డ్ లియోపాల్డ్‌విల్‌లోనే ఉండి సమితి కార్యక్రమాలను నిర్వహించడం అవసరం కావచ్చు.

ఒక చిన్న రాజ్యంలోని అతి చిన్న రాష్ట్రం ఒకటి ప్రపంచ సంస్థతోనే ఢీకొని ప్రపంచ సంస్థ బలాన్నే ఛాలెంజిచేసే పరిస్థితి వరకూ పరిణామాలను ఉపేక్షిస్తూ రావడం కొంత సమితి అతిజాగ్రత్తా విధానానికి ఫలితమేమోననిపిస్తున్నది. షోంబే నిరంకుశత్వానికి సమితి యీ సైనిక చర్యతో స్వస్తిచెప్పడమే అభిలషణీయం. మెడలువంచి అయినా సరే కటాంగాను కాంగో అంతర్భాగ రాష్ట్రంగా విలీనపరచడం సమితివల్లనే కాకపోతే మరేమార్గంవల్ల సాధ్యపడుతుంది?

సమితిని సంపూర్ణంగా బలపరచడానికి నిర్ణయించుకోవడంలో ప్రపంచ రాజ్యాలన్నీ భిన్న కూటముల దృక్పథాన్ని విసర్జించాలి. ఏ రాజ్యంగానీ కటాంగాపై సైనిక చర్యపట్ల సమితికి వెన్నుపోటు పొడవడానికి పూనుకుంటే అది ప్రపంచ ద్రోహం, శాంతి ద్రోహమే అవుతుంది.

ఈమధ్య కరీంనగర్ జిల్లాను రాష్ట్ర గవర్నర్ శ్రీ నవాజ్ పర్యటించినప్పుడు ఆ జిల్లా పరిషత్ సభ్యుల సమావేశంలో పాల్గొంటారు.

మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెసుఅభ్యర్థులనిర్ణయం

జిల్లా కాంగ్రెసు సమావేశంలో అనుసరించబడిన విధానంపట్ల కార్యదర్శి శ్రీ రంగదాసు విమర్శ

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 15

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.రంగదాసు ఇలా తెలుపుతున్నారు:

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము 18 వ తేదీన డి. సి. సి. అధ్యక్షుని అధ్యక్షతన జరిగింది. సమావేశోద్దేశమును గూర్చి అధ్యక్షులు వివరించారు రానున్న సాధారణ ఎన్నికలలో జిల్లా లోని నియోజకవర్గాలన్నిటా కాంగ్రెస్ అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడములో అభిప్రాయముల సానుకూలతకోరారు. నియోజకవర్గములవారీగా అభిప్రాయములు తీసుకొనునప్పుడు అతురప్రాతిపదికపైగానీ, పరిశీలకులు పర్యటన చేసిన వద్దకైనగానీ, ఎ. పి. సి. సి. మండివచ్చిన జాబితాప్రకారంగానీఅభిప్రాయములు గయికొనుటయుక్తమనీ అయానియోజక వర్గాలలో ఆయా అభ్యర్థులకు వచ్చిన అభిప్రాయముల సంఖ్య తెల్పుటకు కోరబడింది. అధ్యక్షులు అంగీకరించక, రూలింగ్ నిస్తూ, తమ ఇష్టానుసారము చేయుట కధికారమున్నదనియూ, "ఏది సక్రమమని తాము భావిస్తేఅదేవిధానమవలంబించగలమని పేర్కొన్నారు అభ్యర్థులకువచ్చినఅభిప్రాయములు తెల్పుటకు నిరాకరించారు. ఎ. పి. సి. సి. సర్క్యులర్ననుసరించి, ఆయా నియోజకవర్గాలలో వచ్చిన అభిప్రాయముల విమర్శ తెలిపిన అనంతరం తక్కువ అభిప్రాయములు పొందిన వారినే డి. సి. సి. సిఫార్సు చేయదలిస్తే కారణములు చూపుతూ పానల్ పంపవలసియుండునని పని నియోజకవర్గమువిషయమైననూ అభిప్రాయ భేదములేర్పడితే పానల్ ప్రదేశ్ ఎన్నికల కమిటీకి పంపవలసి ఉండునని స్పష్టముగా ఉన్నప్పటికీ అధ్యక్షులకు సంబంధించిన గ్రూప్ అభ్యర్థులకు చాలా తక్కువ నియోజకవర్గాలలో రెకమెండేషన్‌లు అతిస్వల్ప మెజారిటీతో వచ్చినందున, అవిపంపక పెట్టిన డి. సి. సి. కార్యవర్గ సభ్యుల్లో నిజాయితీ గ్రహించి తమఅభిప్రాయం లిత్తురేమోననుభీతిచే నియమ విరుద్ధంగా రూలింగ్ నిస్తూ అభ్యర్థుల పేర్లను పట్టిమేఅభిప్రాయములనివ్వమన్నారు ఎ. పి. సి. సి. ఆజ్ఞలకు విరుద్ధంగా డి. సి. సి. అధ్యక్షులు కొన్ని కార్యక్రమాలు జరిపారు. వాటిఉత్తరప్రత్యుత్తరాలు చూపుమన్నప్పటికీ నిరాకరించారు. ఇదేరీతి దాదాపు రెండు ఘంటలు తీవ్ర వాదోపవాదములు జరిగిన అనంతరం డి. సి. సి. అధ్యక్షులు తమ యిష్టానుసారం వ్రాసియించిన నియోజకవర్గమువారీ జాబితాలోగల అభ్యర్థుల పేర్లు చదువుతూ అభిప్రాయములడిగారు. ఏ నియోజకవర్గమువిషయమై కూడా ఏ కాభిప్రాయము రాలేదు. అన్ని నియోజకవర్గాలకు భిన్నాభిప్రాయములు వచ్చినందున వాటి పానల్ పి. ఇ సి. నిర్ణయమున కంపుటకు డి. సి. సి. నిర్ణయించింది. కాని బాధ్యతారహితంగా శ్రీ కె. కె. రెడ్డి [డి. సి. సి. కార్యదర్శి] తమ గ్రూపుకే చెందిన అభ్యర్థుల పెర్ల పట్టికను పత్రికలకు విడుదలచేస్తూ, అది డి. సి సి. నిర్ణయమని వ్రకటించుట గర్హనీయము. ఎ పి. సి. సి. సర్క్యులర్ లో దేనిలో కూడా బటింగ్ నుబట్టి అభ్యర్థులను నిర్ణయించుమని లేదు. డి. సి. సి. సభ్యులు తమ తమ రెకమెండేషన్‌లు తీసుకొని పంపుటకే సృష్టంగా కనపరచబడినది. ప్రజల్లోదుఃభిప్రాయములు కలుగజేయు నుద్దేశముతో శ్రీ రెడ్డి ప్రకటించిన ప్రకటనను ఖండించక తప్పదని డి. సి. సి ప్రధానకార్యదర్శి శ్రీ కె. రంగదాసు పవరించారు.

డి. సి. సి. కార్యవర్గములోసమాన స్థాయిలో నున్న యితర గ్రూపు బలమునుతక్కువగాచిత్రించుటద్దేశముతో జాబితాను ప్రకటించిన శ్రీ రెడ్డిగారి చర్య క్రమ విరుద్ధము.

పి. ఇ సి నిర్ణయమునకై డి. సి. సి. కార్యవర్గము అంగీకరించిన నియోజకవర్గపు వారీ జాబితాను శ్రీరంగదాసు పత్రికలకు విడుదల చేశారు.

జాబితాలోని పేర్లు ఇవి:

(1) కొడంగల్ (1) శ్రీ కె. అచ్యుతారెడ్డి, (2) శ్రీ గోపాల్ రావు.

(2) మహబూబ్‌నగర్ (1) శ్రీ హసన్ మహమ్మద్ పయిల్వాన్, (2) ఇబ్రాహిం అలి అన్సారీ.

(3) షాద్‌నగర్ (1) శ్రీ రాందేవు రెడ్డి, (2) శ్రీ యం. రామోదర్ రెడ్డి.

(4) మఖ్తల్ (1) శ్రీ రామచంద్ర రావు కల్యాణి, (2) శ్రీ పి. నర్సిరెడ్డి.

(5) కల్వకుర్తి (1) శ్రీ యల్. వెంకటరెడ్డి, (2) శ్రీ మతి శాంతాబాయి.

(6) వనపర్తి (1) శ్రీమతి కుముదినీ దేవి, (2) శ్రీ. వి. రామచంద్రారెడ్డి.

(7) ఆత్మకూరు (1) శ్రీ డి. ముకుందర్ రెడ్డి, (2) శ్రీ మతి జయలక్ష్మీదేవమ్మ.

(8) కొల్లాపూర్ (1) శ్రీ కె రంగదాసు, (2) శ్రీ వి. వెంకటరెడ్డి

(9) నాగర్ కర్నూలు (1) శ్రీ మహేంద్రరావు, (2) శ్రీ మహేంద్రనాథ్.

(10) అచ్చంపేట, (1) శ్రీ డి. రామస్వామి, (2) శ్రీ డాక్టర్ నాగన్న.

(11) మద్దూరు (1) శ్రీ ఈ బసప్ప, (2) శ్రీ రాంచంద్ర రావు, (3) శ్రీమతి ఆశాదేవి

(12) ఆలంపూరు (1) శ్రీ మతి లక్ష్మీశాంతమ్మ, (2) శ్రీ గోవిందరెడ్డి, (3) శ్రీ రామిరెడ్డి,

(13) జడ్చర్ల (1) శ్రీ కె. జనార్దన రెడ్డి, (2) శ్రీ కొత్త కేశవులు.

పార్లమెంటు జనరల్ (గద్వాల)

1. శ్రీ రాజా జే. రామేశ్వర రావు, (2) శ్రీ పి. హనుమంతరావు.

పార్లమెంటు రిజర్వుడు (మహబూబ్ నగర్):

1. శ్రీ జి. వెంకటస్వామి, (2) శ్రీ యం. వి. గౌతమ్.

జిల్లాలో: (1) శ్రీ యం. రామోదర్ రెడ్డి షాద్‌నగర్, (2) శ్రీ కె జనార్దన రెడ్డి, జడ్చర్ల. (3) శ్రీ మల్లేంద్రరావు నాగర్ కర్నూలు (4) శ్రీ డాక్టర్ నాగన్న అచ్చంపేట (5) శ్రీమతి కుముదినీ దేవి వనపర్తి, (6) శ్రీ కె. రంగదాసు కొల్లాపూర్, (7) శ్రీ యల్. వెంకటరెడ్డి కల్వకుర్తి శ్రీ రాజా రామేశ్వరరావు, పార్లమెంటు జనరల్, గద్వాల శ్రీ జి వెంకటస్వామి పార్లమెంటు రిజర్వుడు మహబూబ్‌నగర్ లకుఆయానియోజకవర్గాలలో అత్యధిక మెజార్టీ అభిప్రాయములు వచ్చినవి. మిగతా నియోజకవర్గాలలో కొద్దిపెచ్చుతగ్గులుమాత్రం కలవు.

———

భూసార సంరక్షణ పథకం

హైదరాబాద్, సెప్టెంబర్ 15

1961-62వ సంవత్సరంలో భూసార సంరక్షణపనులను అమలుపరిచేనిమిత్తం కడప జిల్లా రామచోటిలో 1961 ఆగస్టు 1 వ తేదీ నుంచి ఒక సబ్‌డివిజన్ను తెరవడానికి ప్రభుత్వము మంజూరీ ఇచ్చింది. ఆ వృత్తి, అనావృత్తవ్యయాల క్రింద వెయ్యి గారూ. 47,500, రూ. 1,18,500 లను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది.

—...

మార్కెట్టుబిల్లు సెలక్టు కమిటీ

హైదరాబాదు, సెప్టెం 15

1961 ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయోత్పత్తులు, పశువుల మార్కెట్ల బిల్లుకు సంబంధించిన సంయుక్త సెలక్టు కమిటీ మరుసటి సమావేశం హైదరాబాదు శాసనసభా భవనంలోని కమిటీగదిలో 61 సెప్టెంబరు 27వ తేదీన ఉదయంతొమ్మిదిగంటలకు జరుగుతుంది. సమాళ్ళవేం ఆ మర్నాడు కూడా జరుగు 0-93.

104 ఏండ్లకు తండ్రిఅయిన వ్యక్తి

న్యూయార్క్, సెప్టెం 16

ఓహైయోలోనిక్లీవ్‌లాండ్ వాస్తవ్యుడు, 104 ఏండ్ల వయస్సు కలిగిన జానీజాన్సన్ అనేవ్యక్తి తన 83 ఏండ్ల వయస్సుగల రెండవభార్య అయోలా ద్వారా మొదటి కుమారుని కలిగి, తండ్రి అయ్యాడు. ఇతని వయస్సు గూర్చి తెలిసేందుకు ఆధారముగా ఉన్నపత్రము ఏమీ లేదు. ఇతడు పుట్టినప్పుడు అలాంటి దేమీరాయలేదని అన్నాడితను. (నెఫెన్)

...—

రాష్ట్రంలో ఫార్మసీ శిక్షణ సంస్థ

ప్రభుత్వం నెలకొల్పుతుందని డా॥ ఎస్. రోహాట్ గీ వెల్లడి

హైదరాబాదు, సెప్టెం 15

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలములో మందుల ఉత్పత్తిదార్లకు శిక్షణ యివ్వాలన్న ప్రతిపాదనకు ప్రణాళికా సంఘము ప్రాముఖ్యము యివ్వకపోవడం విచారకరమని అఖిలభారత ఫార్మసీ కౌన్సిల్ అధ్యక్షులు డా॥ఎస్. రోహాట్ గీ అన్నారు. ఆయన నిన్న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడూతూ వచ్చేప్రణాళికా కాలంలో వైద్య ఆరోగ్యశాఖలకు సంబంధించిన భాగాలలో శిక్షణ యివ్వడానికి రు. 68 కోట్లు కేటాయించబడ్డాయని అయితే మందుల ఉత్పత్తిలో తర్ఫీదు యివ్వడానికి రు. 27 లక్షలు కేటాయించబడ్డాయని తెలియచేశారు.

దేశములో యిప్పుడు ఔషధాలు ఉత్పత్తిచేస్తున వారికి దానిలో శిక్షణ యివ్వడానికి ప్రస్తుతం కేటాయించిన మొత్తముచాలదని మందులు తయారు చేయుటలో స్త్రీలకు శిక్షణ యివ్వవలసిన అవసరమున్నదన్న అభిప్రాయాన్ని డా॥రోహాట్ గీ వ్యక్తము చేశారు ఆంధ్రప్రభుత్వము రాష్ట్రములో ఔషధాలను తయారు చేయుటలో శిక్షణ యిప్పించుటకయి ఒక శిక్షణా సంస్థను నెలకొల్పుటకు ఆసక్తి చూపటమే కాక దానికి అవసరమైన చర్యలను కూడ తీసుకొంటున్నదని ఆయన వెల్లడించారు.

—...

తిరుపతిలో హిందీ ఉపాధ్యాయుల సెమినార్

సెప్టెంబర్ 19 నుంచి 28 వరకు

న్యూఢిల్లీ, సెప్టెం 15

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాధ్యర్యాన తిరుపతిలో యీనెల 19వ తేదీనుంచి 28వ తేదీవరకు అఖిలభారత హిందీ ఉపాధ్యాయుల సెమినార్ నిర్వహించబడుతుంది. ఈ సెమినార్‌ను కేంద్ర విద్యామంత్రిత్వశాఖ యేర్పాటు చేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 60 మంది హిందీ ఉపాధ్యాయులు, రాష్ట్రప్రభుత్వాలు పంపే విద్యాశాఖాధికారులు దీనికి ప్రతినిధులుగా హాజరవుతారు. ఇంకా హిందీ శిక్షణసమితి సభ్యులు తిరుపతి పరిసరాలలో పర్యటిస్తున్న స్థాయీ సలహాసంఘ సభ్యులు ప్రత్యేకాహ్వానితులుగా దీనిలో పాల్గొంటారు.హిందీ వాడుక భాషకాని ప్రాంతాలలోని హిందీ ఉపాధ్యాయులు హిందీ మాట్లాడే ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులతోను విద్యాసంస్థల అధికారులతోను సంబంధాలను పెంపొందింపచేసుకొనుటకు తిరుపతిలో జరిగే యీ సెమినార్ దోహదము చేస్తుందని భావించబడుచున్నది.

తృతీయ పంచవర్షప్రణాళికా కాలములో హిందీని అభివృద్ధి చేయుటకు తగినంత ప్రచారము సాగించుటకు కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ రూపొందించిన పథకములో ఇది ఒక భాగము.

దీనినుసరించి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ హిందీ భాషా ప్రాంతాలలోను హిందీవాడుక భాషకాని రాష్ట్రాలందుహిందీఉపాధ్యాయులుసెమినార్లు యేర్పాటు చేస్తున్నది ఆసెమినార్లలో ఇది 8వది. ఇవి హిందీ భాష స్థాయిని అన్నివిధాల పెంపు చేయుటకు దోహదము చేస్తాయి. గ్వాలియర్, పాట్నా, ఉదయపూర్, వారణాసి, తిరువనంతపురం, మద్రాసు, మైసూరులలో ఈ సెమినార్లు నిర్వహించబడ్డాయి.

———

ప్రాగ్దక్షిణ ఆసియాలోకంతా పొడవైన విమానాశ్రయం

కౌలాలంపూర్, సెప్టెం 15

కౌలాలంపూరులోని నూతనఅంతర్జాతీయ విమానాశ్రయము రాజధాని నగరానికి 15మైళ్ళ దూరములో రు. 75,00,000 ఖర్చుతో 1934 మార్చి నాటికి నిర్మాణము పూర్తి చేస్తారు ఇది ప్రాగ్దక్షిణ ఆసియాలో కంతా పెద్దది,సురక్షితమైనదిఅవుతూ, మరియాకు విశేషముగా యాత్రికులను ఆకర్షించే సౌకర్యాలను కలిగి ఉంటుంది. (ఏ.ఏ ఎన్. ఎస్.)

రష్యా ప్రయోగాలకు దిగకుండా ఉండవలసింది

శ్రీమీనన్ అభిప్రాయం: కేవలం ప్రతిపాదనలు చేయడం లాభంలేదని పాశ్చాత్య రాజ్యాలపై విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15

ఎవరెన్ని విధాల రెచ్చగొట్టినా, ఏకారణంవల్ల ఉద్రేకస్థితి పర్వడినా రష్యా అణ్వస్త్ర ప్రయోగాల్ని పునః ప్రారంభించాలని నిర్ణయం తీసుకోవలసినది కాదని భారత రక్షణమంత్రి శ్రీకృష్ణమీనన్ విదేశీవిలేఖరుల సంఘములో ప్రసంగిస్తూ నిన్న అన్నారు.

రష్యా అణ్వస్త్ర ప్రయోగ పునః ప్రారంభం మాకుఇష్టంలేదు.రష్యాయే కాదు. ఎవరు బాంబులు ప్రయోగించడమైనా మాకు అంగీకారము కాదు. ఏపరిస్థితుల్లోను రష్యా యీప్రయోగాలు జరుపకుండా ఉండవలసింది అని శ్రీమీనన్ అన్నారు. అణ్వస్త్ర ప్రయోగాలవల్ల మృత్యుధూళి ప్రసారము సంగతి ఎలాఉన్నప్పటికీ యీ ప్రయోగాలు అణుయుద్ధానికి ప్రయత్నాలు కాబట్టి కూడనివేనని శ్రీ మీనన్ తెలిపారు.

గాలిలో అణ్వస్త్ర ప్రయోగాల్ని ఆపివేయాలని పాశ్చాత్య రాజ్యాలు ప్రతిపాదించడాన్ని కూడా శ్రీమీనన్ విమర్శించారు. ఎక్కువ అనుకూల స్థితిలో ఉండి ఇతరులకు ప్రతిపాదనలు చేయడంవల్ల ఏమీలాభము ఉండదని ఆయన అన్నారు

కటాంగా వ్యవహారం

కటాంగాలో సమితి సేనలు బలప్రయోగం జరుపడంవల్లపరిస్థితి బాగుపడగలదని తాను భావిస్తున్నట్లు శ్రీ మీనన్ తెలిపారు. భారీయెత్తున ఏమి మరణాలుండవనీ త్వరలోనే సమితి సేనలు షోంబే సేనల్ని చుట్టు ముట్టి నిర్బంధింపగలవని శ్రీమీనన్ అన్నారు.

బెల్‌గ్రేడ్ సమావేశం

ఇటీవలి బెల్‌గ్రేడ్ సమావేశంలో కొన్ని రాజ్యాలు శాస్త్రగట్టి పదాల్ని వాడి తీర్మానము తయారుచేయాలని కోరాయని అంతేకాక ఆరాజ్యాలకూ ఇండియాకు మధ్య అభిప్రాయ భేదాలేమీ లేవని శ్రీమీనన్ వివరించారు.

రెండు జర్మనీలున్నాయని గుర్తించడం ప్రస్తుతపరిస్థితుల్లో విజ్ఞతకాగలదని బెల్‌గ్రేడ్ సమావేశములో భావించబడిందేగాని ఆరెండు జర్మనీలు అలాగే ఉండిపోవాలని అభిప్రాయం కాదని కూడా శ్రీమీనన్ వివరించారు.

———

షెడ్యూలు ప్రాంతాల అభివృద్ధి

హైదరాబాద్, సెప్టెం 18

ఆంధ్ర ప్రాంతంలో వలెనే, షెడ్యూలుప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి నిర్దేశించిన పథకాల అమలుకు, ఆయాపథకాలకు సంబంధించిన శాఖాధిపతులనే నిర్వహణాధికారులుగా నియమించే విధానాన్ని తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణా ప్రాంతంలో ఇంతవరకు యీ పథకాలను సంక్షేమ శాఖా డైరెక్టరు నిర్వహించేవారు. మంచినీటి బావుల త్రవ్వడానికి స్థలాన్ని ఎన్నుకునేబాధ్యత ప్రజారోగ్యశాఖా డైరెక్టరుకు అప్పగించాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది. సాంఘిక కార్యకలాపాలు, ఐచ్ఛికసంస్థలు, కాలనైజేషన్ పథకాలు, సంక్షేమశాఖా డైరెక్టరు పరిధిలోనే ఉంటాయి. గిరిజన ప్రాంతాల్లో యోగ్యతలులేని ఉపాధ్యాయ నియోగిఉంచేవారిని తీసివేయటం జరగదు.

———

వచ్చే ఎన్నికలలో జనసంఘం పోటీలు

ప్రధాన కార్యదర్శి వివరణ

లక్నో, సెప్టెం 16

వచ్చే జనరల్ ఎన్నికలలో దేశ అసెంబ్లీ స్థానాలకు రు॥ వార్డుమెంబరు స్థానాలకు భారతీయ జనసంఘం పోటీ చేయగలదని అఖిల భారత జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నిన్న విలేకరులతోగోష్ఠిలో ప్రకటించారు.

ఏ ఇతర రాజకీయ సంస్థతోను జనసంఘం ఎన్నికల పొత్తు పెట్టుకోబోదనీ కాంగ్రెసు, ముస్లిలీగ, అకాలీదళం, ద్రవిడ మున్నేత్ర కజగాలతో తప్ప యితర పార్టీలతో ఏ పొత్తూ నిర్చుకోట్లు ఉండవచ్చునని ఆయనఅన్నారు

మోటారు సైకిలు చోరీకేసు

హైదరాబాదు, సెప్టెం 15

హిమాయత్‌

అపూర్వ ఆరోగ్యానికి ఆనందమైన చమత్కారము

స్వస్తిక్ మెడిసినల్ కేస్ట రాయిలు

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి

గొప్ప బహిరంగ వేలం

న్యూ మరియు సెకండ్‌హ్యాండ్ ఆయిల్ ఇంజన్లు, నీటి పంపులు, ఇంజన్ ట్రాలీస్, ట్రాలీజేసెస్, పంపులు, పైప్ ఫిట్టింగులు, హోస్‌పైప్స్, 2 పాత ట్రాక్టర్లు (టి. డి. 6 & ఫోర్డ్‌సన్ హాఫ్ ట్రాక్) 5 మోటార్ సైకిళ్ళు (పాత మిలిటరీ మోడల్ నార్టన్ (2) నార్టన్ (2) జేమ్స్ (1), పాత ఆటోరిక్షాలు (2), బుక్ షెల్వీకర్లు, మరనాగళ్ళు, భూ మి ని చదునుచేయు సాధనములు - (హోరోస్) ఎమ్. బి. నాగళ్ళు, ఎడ్లు లాగెడి నాగళ్ళు, షీర్ పాయింట్లు, కల్టివేటర్లు, మోవర్స్, ఫెర్గ్యూసన్ పొటాటోడిగ్గర్, రాఫిడ్ కట్టర్, పల్వారైజర్ సీడ్‌డ్రిల్స్, స్టీల్ పిల్స్, ట్రాక్టర్ల, పాత, కొత్త పైర్లు & ట్యూబులు, బ్రెయిలర్స్, మోటార్ సైకిళ్ళు, పాత జింక్ షీట్లు మున్నగు వస్తువులు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌కు ఎదుటగల హోకా ఆవరణలో 17-9-1961 ఉదయం 11-0 గం॥ బహిరంగ వేలములో అమ్మబడును.

పై వస్తువులను హోకా ఆవరణలో కార్యాలయపు రోజులలో ఉదయం 11-0 నుండి 5-0 గం॥ మధ్యన తనిఖీ చేసుకోవచ్చును.

వస్తువుల పూర్తి వివరములు, నిబంధనలు షరతులను వ్యక్తిగతముగా దిగువవారినుండి ఉచితముగా పొందవచ్చును.

ఎక్కువపాటను అంగీకరించుట, నిరాకరించుటకు స్పెషల్ ఆఫీసర్ హక్కు గలిగియున్నారు. ఎవరిపాట అంగీకరించబడునో అట్టివారు నగదు చెల్లించి వస్తువులు తీసుకొని వెళ్ళవలెను.

స్పెషల్ ఆఫీసర్.

సెంట్రల్ రైల్వే

తుదిగువ పేర్కొనబడిన పనిని, చేపట్టిన తరువాత ఆరునెలల్లో పూర్తి చేయగలందులకై 28-9-61 నాడు మధ్యాహ్నం 1 గంట వరకూ నిర్ణీత ఫారములపై టెండర్లు తీసుకోబడుతాయి:

	ఖర్చుఅంచనా	డిపాజిట్
1. సికింద్రాబాద్: ఆర్. పి. ఎఫ్. డిపార్టుమెంటుకు చెందిన నాల్గవ తరగతి సిబ్బందికి టైప్ 1 మల్టీ స్టోరీడ్ క్వార్టర్లు 32 యూనిట్లు నిర్మించుట.	80000/-	2000/-

ఇతరవివరములు, 2 రూపాయల విలువఉండే టెండరుఫారాలు డివిజనల్ సూపరింటెండెంటు (ఇంజనీరింగ్ విభాగం), సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారి కార్యాలయం నుండి పొందవచ్చును.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

ఆదివారం సెప్టెంబరు 17

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె॥వా, 7-15 "అమరవాణి" సంస్కృత కార్యక్రమము, 7-30 కమాల్ సింగ్, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8 30 ఇండియన్ మార్ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకుపాటలు, 9-00 "ఐస్ట్రాంకేలియే", 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం పిల్లల కార్యక్రమము, 3-00 కీర్తి శేషులు నాటిక, 4-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8.30 కమాల్ సింగ్, 8 45 శంకరరావు సితార్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీనుండి కిలే), 9-45 కమాల్ సింగ్, 10-00 జంత్ర సమ్మే



మీ సైకిల్ రిమ్‌లు కాంతిగా వుంచి చాలాకాలము మన్నును

రిమోవా

సైకిల్ రిమ్ బ్రష్ వల్ల

అది మీరు స్వారీ చేయుచుండగా వాటిని శుభ్రపరచును, మరియు మురికి, దుమ్ము, త్రుప్పు పట్టకుండా వాటిని కాపాడును.

ప్రతి సైకిల్ స్వారీ దారుకూ వుండవలసినది

నిర్మాతలు:

డిసెల్ అండ్ కో

సెక్సరియా చాంబర్స్, 139 మెడోస్ స్ట్రీట్, బొంబాయి-1

నాలుగు గల ప్యాకెట్‌లో సైకిల్ వ్యాపారు లందరివద్దను లభించుచున్నవి

హైదరాబాదు జిల్లా డిస్ట్రిబ్యూటర్లు:- మెసర్స్: ఎం ఎ. ఖాన్ అండ్ కంపెని 836, బేగంబజార్, హైదరాబాద్-A P.

ప్రధానరేవుల అభివృద్ధి

న్యూఢిల్లీ, సెప్టెం 15

దేశంలోనిప్రధానరేవులఅభివృద్ధికి రెండవప్రణాళికలో చేపట్టబడి ఇంకా మిగిలిఉన్న పనులు 1962-63 సంవత్సరములో పూర్తి అగునని తెలుస్తున్న రెండవ ప్రణాళిక కాలంలో ఈ రేవుల అభివృద్ధికి రు. 99 84 కోట్లు ఖర్చు చేయబడవలసిఉండగా రు. 45 41 కోట్లు మాత్రమే ఖర్చు చేయబడింది

భారతదేశంలో జోర్డాన్ ప్రథమ రాయబారి

న్యూఢిల్లీ, సెప్టెం 15

జోర్డాన్ ప్రభుత్వం న్యూఢిల్లీలో ఒక రాయబారి కార్యాలయంప్రారంభించడానికి నిర్ణయించి, జోర్డాన్ ప్రథమ రాయబారిగా శ్రీ ఇషామ్ హాసిమ్‌ను నియమించింది.

ళనం : నిలయ విద్యాంసులు, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై).

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వ తె. 8-45 కె. చంద్రమౌళి, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వతె, 2-10 శాస్త్రీయ సంగీతం, 2-20 హైద్రాబాద్ ఎ వతె. 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వతె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7.00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 కె. చంద్రమౌళి, 8-00 హైద్రాబాద్ ఎ వతె, 9-15 రాగలక్షణం : భవప్రియ ఉదాహరణాత్మక ప్రసంగం, వింజమూరి వరదరాజ అయ్యంగార్, 9-30 హైదరాబాద్ ఎ వతె. 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం. 6-35 భక్తిరంజని, 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 "అమరవాణి" సంస్కృత కార్యక్రమము, 7 30 త్యాగరాజ కృతిసమామ్నాయం : ఎస్. పినాకపాణి, 7-45 సంగీత శిక్షణ, 8-00అం-వా, 8-15హిం-వా, 8-30 పాలపెల్లి, చిన్నపిల్లల కార్యక్రమము, 9-00ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ముత్తులక్ష్మి మహాదేవన్, 1-00 అలీ అక్బర్ ఖాన్ : సరోద్, 1-30 లలిత సంగీతం, ఎమ్. వి. నాగరాజు, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన,ప్రసారసమాప్తి.

3-00 కీర్తిశేషులు నాటిక రచన : వి. హెచ్. రాధాకృష్ణ సమర్పణ : నవ్య కళామండలి, 4-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 8-00 ద్వారం భావనారాయణరావు 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం : ఎమ్ వి. నాగరాజు, 9-30 ఢిల్లీ నుండి కిలే, 9-45 వాద్య సంగీతం, 10-00 ముత్తులక్ష్మి మహాదేవన్, 10-30 వాతావరణ సూచన, ప్రసా సమాప్తి.

రాజకీయ బాధితుని నిరశన వ్రత సంకల్పం

సర్వంపాలెం, సెప్టెం 15

శ్రీ కొల్లి సీతారామయ్య ఇలా వ్రాస్తున్నారు:

"రాజకీయ బాధితులకు ఎలాంటి విచక్షణలేకుండా భూ ప్రదానం జరగగలదని ప్రభుత్వం ప్రకటించియున్నది. యీ కార్యక్రమాన్ని నిష్పాక్షికంగా కొనసాగించగలమని అప్పటి నుంచి, శాసనసభలలోను, బెలుపల మంత్రులు అనేకసార్లు వాగ్దానాలు చేస్తూవచ్చారు. కాని భూములకోసం దరఖాస్తులు పెట్టిన రాజకీయ బాధితులు ప్రభుత్వాధికారుల చేతిలో పడుచున్న బాధలు ఇన్నిన్ని కాదు. భూముల కోసం దరఖాస్తులు పెట్టిన రాజకీయ బాధితులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళినప్పుడు అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. నామటుకు నేను దవి తాలూకా యద్దనపూడి గ్రామములో భూమికోసం1949లోదరఖాస్తు పెట్టియున్నాను. అప్పటినుంచియిప్పటి వరకు నాకు భూమి యివ్వబడలేదు. సరిగదా యీ 14 సంవత్సరాల నుంచి ఆభూమిని ఆక్రమించియున్న భూస్వామితోపాటు అధికారులు పెట్టే పేచీలకు అంతులేదు

రాజకీ బాధితులకు సకాలములో ఎలాంటి యిబ్బంది లేకుండా భూమి మంజూరు చేయుటకు తగు చర్యలు తీసుకోగలందులకున్నూ, నాకు ఇవ్వవలసినటువంటి భూమిని గడువులోపల యివ్వగలందులకుగాను 1931 సెప్టెంబరు 29 తేదీ నుంచి నేను నిరశన వ్రతము ప్రారంభించదలచుకొన్నాను."

భారత రాయబారి శ్రీ బి.కె. నెహ్రూ వాషింగ్టన్ ఆగమనం

న్యూఢిల్లీ, సెప్టెం 15

అమెరికాలో భారతరాయబారిగా నియమితులైన శ్రీ బి. కె. నెహ్రూ యీనెల 11 వ తేదీన వాషింగ్టన్ చేరుకున్నప్పుడు విమానాశ్రయములో ఆయనకు ఘనస్వాగతం లభించింది. అదృష్టవశాత్తు అమెరికా భారత దేశాలమధ్య పెద్ద సమస్యలేమీ లేవనీ, యీ ఉభయ దేశాలమధ్య ఇప్పుడున్న సత్సంబంధాలను మున్ముందు మరింత దృఢపడగలవనీ, భారతదేశపు ప్రస్తుత ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందనీ ఆయన విమానాశ్రయములో పత్రికా విలేఖరులతో అన్నారు. అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నడీకి భారత ప్రధానివద్ద నుండి ప్రత్యేక సందేశమేదీ తాను తీసుకుని రాలేదని కూడా ఆయన తెలియజేశారు.

గ్రామసహాయకుల శిక్షణ శిబిరము

వల్లంపెల్లి, సెప్టెం 15

కోరుట్ల పంచాయతీసమితి ఆధ్వర్యమున వల్లంపెల్లి గ్రామములో గ్రామసహాయకుల శిక్షణ శిబిరము 7, 8, 9 తేదీల్లో జరుపబడినది. శిబిరమునకు శ్రీ బాలె చిన్నరాజం ప్రారంభోత్సవము చేసినారు. శ్రీ గోపాలరావు (ఉపాధ్యక్షుడు, పంచాయతీ సమితి, కోరుట్ల) అధ్యక్షతన శిబిర కార్యక్రమములు జరుపబడినవి. స్థానిక సర్ పంచ్ శ్రీ జి. రంగారావు స్వాగత వచనములను నుడివినారు. కల్లెడ బి.డి.ఓ. శ్రీ వెంకటేశ్వరరావు తమ ప్రారంభోపన్యాసములో గ్రామీణ భాషయందు వివిధ విషయములను వివరించి, పారికధ ద్వారా వికేంద్రీకరణలో ప్రజల బాధ్యతలను శ్రోతల మనస్సునకు హత్తునట్లు చెప్పినారు. కోరుట్ల పంచాయతీసమితి బి. డి. ఓ అధ్యక్షుడు విస్తరధికారులు అనేక విషయములపై తమ అభిప్రాయములను తెలిపినారు.

ఆరోగ్య వంతముగా నున్న బాలలకు, ఉత్తమ పశువులకు, పశులకు, రాట్నము వడుకుటలో నేర్పరితనము గల వనితలకు, ఇటీవల శ్రద్ధతను పాటించిన హరిజనులకు, అటల పోటీలందు గెలుపొందిన యువజనులకు విద్యార్థులకు సభాధ్యక్షులు బహుమతులను పంచిపెట్టారు యస్ ఇ ఓ. కృతజ్ఞతలతో శిబిర కార్యక్రమము ముగిసినది.

గద్వాల స్కౌట్ మాస్టర్స్ సమావేశము

గద్వాల, సెప్టెంబరు 15

మహబూబ్‌నగర్ "భారతస్కౌట్ గైడ్స్ జిల్లా అసోసియేషన్" ఆధ్వర్యమున గద్వాల బేసిక్ ట్రైనింగ్ స్కూల్ ఉపాధ్యాయ శిక్షితులు వారి ట్రైనింగ్ అంతిమ సమావేశమును కృష్ణా అగ్రహారము గద్వాలయందు అతి ఉత్సాహముగా జరుపుకొనిరి ఆ సమావేశమునకు శ్రీ కె రఘునందన్ రావు (అసిస్టెంట్ ఇంజనీర్) ముఖ్యాతిథులుగా వచ్చి శిక్షితులకు, వారునేర్చిన ఈ శిక్షణను భావి పౌరుల గుణగణములను తీర్చిదిద్దుటకు ఉపయోగించిన యెడల వారి కృషి ఫలవంతమగునని ఉద్బోధించిరి

సమావేశము శ్రీ కె. కృష్ణమాచారి (క్యాంపు అర్గనైజర్) కృతజ్ఞతతో ముగిసెను.

విశాఖపట్నంలో పి.డబ్ల్యు.డి. ఎల్.డి.సి. నిరశన వ్రతం

హైద్రాబాద్, సెప్టెం 15

నిర్మాణశాఖకు చెందిన ఎక్జిక్యూటివ్ యింజనీర్ కార్యాలయములో ఎల్.డి.సి గా పనిచేస్తున్న స్వామి నాథం తానెదుర్కొంటున్న సమస్యలను యిబ్బందులను అధికారులు పరిష్కరించనందుకు నిరశనగా, ఆయన మొన్నటి నుంచి విశాఖపట్నంలోని సూపరింటెండింగ్ యింజనీరింగ్ కార్యాలయం ముందు నిరశన వ్రతం (నిరాహారదీక్ష) చేయప్రారంభించారు.

ఈ లోయర్ డివిజన్ గుమాస్తా ఉద్యోగానికి రాజీనామా యిచ్చి తన లక్ష్యమును సాధించుకొనుటకు విశాఖపట్నంచేరి ఉద్యమాన్ని ప్రారంభించాడు అతను తెలిపిన యిబ్బందులలో ప్రొమోషన్ సర్వీసును గమనించకపోవటం, యింక్రిమెంట్లుయివ్వకుండా వుండటమేకాక తరచూ ఉద్యోగ బదిలీలు చేయటం జరుగుతోందని పేర్కొన్నారు.

త్రివేండ్రం ఫాస్టు ప్యాసింజర్ ప్రమాదం

మద్రాసు, సెప్టెం 15

మద్రాసుకు ప్రయాణమై వెళ్ళుతున్న త్రివేండ్రము ఫాస్టుప్యాసింజరులోని ఇంజను, మూడుబోగీలు నిన్న అగతుమూరి - వర్కలైత్తేవన్ల మధ్య పట్టాలు తప్పాయి. ఇంజను ప్రక్కనే ఉన్న మెయిల్ బోగీమాత్రము తల్లక్రిందులైంది. ఎవరూ మరణించలేదు.

మలక్ పేట పరిసరాలలో నివసిస్తున్న వారి సౌకర్యార్థం (అక్కడి) మున్సిపల్ ఆటస్థలంలో ఒక గ్రంథాలయమును నెలకొల్పుటకై ఒక గదిని నిర్మించుటకు హైద్రాబాదుమున్సిపల్ కార్పొరేషన్ నిశ్చయించింది.

నేడే చూడండి!

భార్యా భర్తలు

తా: నాగేశ్వరరావు, గిరిజ, కృష్ణకుమారి, రేలంగి.

నూర్ మహల్

అంబర్ పేట.

ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

6వ సంయుక్త వారం!

విభక్త కుటుంబముల విషాద గాథ.

దీప్ ఖోస్లా వారి:

బట్వారా

తా॥ నిరూపరాయ్, ప్రదీప్‌కుమార్, రెహమాన్, శశికళ, జవహర్ కౌల్, జీవన్, లీలాచట్నీస్, జగ్‌దీష్ సేథి, వాస్తీ, వి. గోపాల్ (నూతననటుడు)

లిబర్టీ- హైద్రాబాద్

ప్రకాష్- మంగల్‌హాట్

ఆటలు: 6-15, 9-30 గం॥

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

హైద్రాబాద్ రేసెస్ 1961

7 వ రోజు

17-9-1961 ఆదివారం

రెండు గోల్డ్ కప్పులు

మొదటిపందెం సా॥ 3-00 గం॥

వసంతైన 22 వ వారం!

ప్రేక్షకుల నాకర్షించు వినోదరస చిత్రము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

సమురాయ్

తా: రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్.

నిర్మాత: ప్రసాద్. దర్శకత్వం: టి. ప్రకాశ్‌రావు. సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్ హైద్రాబాద్

ఆటలు: 3-00, 6-15 మరియు 9-30.

17 వ వారం!	14 వ వారం!	8 వ వారం!	5 వ వారం!
లక్ష్మి	సైదియా	న్యూమదన్	రాజరాజేశ్వరి
నాందేడ్.	పౌరంగాబాద్.	గుల్బర్గా.	వరంగల్.

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

"బినాకా గీత్‌మాల" లో ప్రతిదినము వినిపించుచున్న ఉత్తమ సంగీతమయ చిత్రం.

ఎ. వి. ఎమ్స్: ఛాయ (హిందీ)

ప్రభాత్- హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

(Bahar)

8వ సంయుక్త వారం

ఎస్. డి. నారంగ్స్:

మోడర్న్ గర్ల్

బసంత్ హైద్రాబాద్

అజంతా సికింద్రాబాద్

నేడు, రేపు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

సోమవారమునుండి 2 ఆటలు : 6-30 మరియు 9-30.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

4 వ సంయుక్త వారం!

సమిష్టి కుటుంబంలో స్వల్పమైన అరమరికలున్నా అవన్నీ సర్దుకుని "కలసి వుంటేనే కలదుసుఖం" అని నిరూపించే ఉత్తమ సాంఘిక చిత్రం.

శ్రీ సారథి స్టూడియోస్ వారి;

కలసివుంటే కలదుసుఖం

దర్శకత్వం:- తాపీ చాణక్య.

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, సూర్యకాంతం.

కమల్ హైద్రాబాద్. ప్యాడైస్ సికింద్రాబాద్.

ఆటలు: 2-00, 6-00 9-30.

శ్రీనివాస్- వరంగల్.

—నవయుగ విడుదల.

"ఔను ఇది బిన్నీదే..."

"... బిన్నీ లస్టలిన్ అన్నమాట. చొక్కాల కిది ఎంత అద్భుతంగా ఉంటుందనీ! మెత్తగా నున్నగా కంటికి సదరుగా మెరుస్తూ ఉంటుంది. నాలుక్కాలాలు మన్నుతుంది .... ఇంతకన్న కావలసిం దేముంటుంది? నామటుకు నేను ఏళ్లతరబడి ఇవే వాడుతున్నాను. ఇంకోటనలు కొననే కొనను....బట్టలు బాగుండాలనుకుంటే బిన్నీ కొంటే సరి. అంతకంటే మంచిపని మరోటి లేదు...."

బిన్నీవారి

లస్టలిన్

WE STOCK

QUALITY FABRICS

THE BUCKINGHAM & CARNATIC CO. LTD. MADRAS.
THE BANGALORE WOOLLEN COTTON & SILK MILLS CO. LTD. BANGALORE
Subsidiaries of

BINNY & CO. (MADRAS) LTD.

మీకు కావలసిన బిన్నీగుడ్డలన్నీ అనుమతిపొంది ఈ బోర్డును ప్రదర్శించే బిన్నీ వ్యాపారస్తుల వద్ద కంట్రోలు రేటుకు కొనవచ్చు.

బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్ బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి కొత్త

IWT/BC-L-1232

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేక్షకులతో థియేటర్లు క్రిక్కిరిసి పోవుచున్నవి..... స్త్రీ యొక్క మహత్తర సాహసోపేత కృత్యముల చిత్రించిన వినోద కథా వస్తువు.

విశ్వశాంతి పిక్చర్స్

విప్లవ స్త్రీ (తెలుగు)

దర్శకత్వం : తిరుముగం సంగీతం : పామర్తి

సంభాషణలు : సముద్రాల (జూనియర్) లిరిక్స్ : సముద్రాల (సీనియర్)

తా: ఆనందన్, ఎమ్. ఆర్. రాధ. పుష్పలత

రీగల్ హైద్రాబాద్ రాహత్ ముషీరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయునదేమనగా మేడ్చల్ తాలూకా యాప్రాల్ గ్రామనివాసి అయిన శ్రీ కె. రామకిష్టయ్య & బ్రదర్స్‌కు యాప్రాల్ గ్రామంలో గల మర్గిత నెం. 2-3-66; 2-3-67 పాత నెంబర్లు; 5-75, 5-76 కొత్త నెంబర్లుగల వాటిని మేము ది. 6-4-1959 న కొని స్వాధీనపరుచుకొని యున్నాము. అట్టి వాటిని తిరిగి అమ్మచూపుచున్నట్లు తెలియుచున్నది కావున ఎవరైన కొనేయెడల నష్టపడగలరు.

ఇట్లు

పి. సత్తిరెడ్డి

యాప్రాల్ గ్రామం.

నగర వార్తలు

సీతాఫలమండి భారత సేవా సమితి

సీతాఫల్ మండిలో భారత సేవా సమితి అను సంస్థ నిర్ణయించి దాని ద్వారా పాఠశాల, గ్రంథాలయం, వ్యాయామశాల స్థాపించుటకు నిర్ణయించబడింది. ఇందుకై దిగువవారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు: అధ్యక్షులు శ్రీయం. చంద్రయ్య, ఉపాధ్యక్షులు యస్. మల్లారెడ్డి, కోశాధిపతి యం. వెంకయ్య, సహాయ కోశాధిపతి కొండబత్తిని హన్మంతరావు, కార్యదర్శి రోశయ్య, సహాయ కార్యదర్శి యాదగిరి. సభ్యులు డి. భూపతి, కె. యిారయ్య, వి. యల్లయ్య, కె. రాజయ్య, చిత్తారి, జి. రాజేశ్వర్.

కష్టెలమండి రోడ్డుపై ప్రయాణ నిర్బంధాలు

రాకపోకలను క్రమబద్ధము చేసి రోడ్డు ప్రమాదాలను నివారించే నిమిత్తము, కష్టెలమండి రోడ్డులో లారీలు, ట్రక్కులు మొదలయిన పెద్ద పెద్ద శకటాలు తిరగాడటముపై అక్టోబరు 1వ తేదీనుంచి దిగువ పేర్కొన్న నిర్బంధాలు విధించబడతాయని హైదరాబాదు పోలీసు కమీషనరు ప్రకటిస్తున్నారు:-

కష్టెలమండి రోడ్డులో, బారాదరి "టి" జంక్షన్ వైపునుంచి కాకదారుస్సలామ్ వైపునుంచి మాత్రమే పైన తెలిపినటువంటి భారీ శకటాలు ప్రవేశింపనివ్వబడతాయి.

హెచ్. ఎస్. సి. అభ్యర్థుల యోగ్యతాపత్రాల పంపిణి

1960 అక్టోబరులో జరిగిన హెచ్. ఎస్. సి. పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల యోగ్యతా పత్రాలను ఆయా విద్యాసంస్థలకు, జిల్లా విద్యాశాఖాధికారులకు, ప్రాంతీయ డిప్యూటీ విద్యాశాఖా డైరెక్టర్లకు పంపబడ్డాయి.

విద్యాశాఖాధిపతుల ద్వారా పరీక్షకై దరఖాస్తు ఫారాలు పంపిన అభ్యర్థులు, వారినుండే తమ యోగ్యతాపత్రాలు పొందాల్సిందిగా విజ్ఞప్తి. దరఖాస్తు ఫారాలు పంపిన విద్యాసంస్థలు, అధికారులకు అభ్యర్థుల యోగ్యతా పత్రాలు అందనియెడల వారు వెంటనే సెకండరీ విద్యాబోర్డు కార్యదర్శికి ఆ విషయం తెల్పవలసిందిగా కోరబడుతున్నది

ఆంధ్రా యూనివర్సిటీ మాజీ అధ్యాపకుని మృతి

ఆంధ్రా విశ్వవిద్యాలయ మాజీ అధ్యాపకులు శ్రీ పాతూరి పట్టాభి రామయ్య యీనెల 4 వ తేదీ రాత్రి యిక్కడ ఉస్మానియా వైద్యశాలలో తమ 71 వ యేట మృతి చెందారు. శ్రీ పట్టాభి రామయ్యకు భార్య, కుమారుడు, యిద్దరు కుమార్తెలు కలరు. ఆయన కుమారుడు శ్రీ పి. ఎస్. ఆర్. శాస్త్రి హైద్రాబాదు పాలిటెక్నిక్ సంస్థలో అధ్యాపకులుగా వున్నారు.

ప్రకటన

సమస్తప్రజలకు తెలియచేయడమేమనగా తాలూకా భువనగిరి బీబీనగర్ నివాసియగు మా తండ్రిగారు ఎల్లకంటి లక్ష్మీకాంతరెడ్డి వల్దు మల్లారెడ్డి మద్యపాన దురభ్యాసమునకు లోనయి మాకున్నటువంటి భూములను ఇతరులకు అమ్మజూపుచున్నారు ఇట్టిభూములనుఎవరైన కొనుట లేక గిర్వి పెట్టుకొనుట చట్టరీత్యా చెల్లనేరదనితెలుపుచున్నాను. ఆ భూములు మా పూర్వీకులు సంపాదించినట్టివి కాని మా తండ్రిగారి స్వార్జితము కావు. వారికి ఎవరు ఎట్టి అప్పులు ఇచ్చినను లేక భూముల కుదువబెట్టుకొన్నను కల్గు కష్టనష్టములకు వారేబాధ్యత వహించవలసిండగలదు. వారి ముగ్గురు కుమారుల పక్షమున ఈ ప్రకటన చేయుచున్నాను.

ఇట్లు

ఎ. మల్లారెడ్డి

పెద్ద కుమారుడు.

జాతీయ సాంకేతిక శిక్షణ వారోత్సవాలు

భారీ యెత్తున రాష్ట్రంలో జరుపబడతాయని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 15

దేశవ్యాప్తంగా ఈనెల 17 నుంచి 23 వరకు నిర్వహించబడే జాతీయ సాంకేతిక శిక్షణవారోత్సవాల సందర్భములో యిక్కడ కూడా ఉత్సవ కార్యక్రమాలు జరుపబడతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీదామోదరం సంజీవయ్య నిన్న పత్రికా విలేఖరులకు తెలియజేశారు. భారత ప్రభుత్వము యీవారోత్సవాల దృష్ట్యా యిచ్చిన సలహా నన్నుసరించి రాష్ట్రంలో వీటిని భారీ యెత్తున యేర్పాట్లు చేయబడ్డాయని, ఉత్సవాల కొరకు 10 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన అన్నారు.

ఈ వారోత్సవాలలో యువకులకు వివిధ సాంకేతిక విషయాలలో శిక్షణ యివ్వటం జరుగుతుందని, యిండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎగ్జిబిషన్ యేర్పాటు చేయబడుతుందని యిది విద్యార్థులను ఆకర్షించేస్థాయిలో వుండగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

బొలారం తిరుమల్గిరి ప్రాంతాలలోని, పాఠశాలలోనికూడ ఎగ్జిబిషన్లు యేర్పాటు చేయబడగలవని ఆయన వివరించారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలములో సాంకేతిక విద్యలో శిక్షణ యివ్వడానికై యెక్కువ సౌకర్యాలను కల్పించుటకు ప్రభుత్వంకృషిచేస్తుందని దీనికై ఒక కార్యక్రమం రూపొందించటము జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెలిపారు. వచ్చే పణాళికా కాలము పూర్తి అయ్యేలోగా ఇక్కడ విద్యార్థులకు 4పాలిటెక్నిక్ సంస్థలు, 8 ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్లు, ఒక ఇంజనీరింగ్ కళాశాల 4 జూనియర్ టెక్నికలు స్కూళ్ళు ఒక పాలిటెక్నిక్ సంస్థ యేర్పాటు చేయబడతాయని ఆయన వెల్లడించారు.

— —

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, సెప్టెం 15

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	58-00 60 00
గుంటూరు "	61 00 62-00
నెం. 19 నెంబర్లు	58-50 60-00
దొడ్డు బియ్యం	54-50 56 00
గర్కలు	51-00 52-00
నానకరాంలు	64-00 65-00
బంగారు తీగెలు	69-00 70-00
గొట్టెబియ్యం	52-00 53-00
24 నెంబర్లు	67-00 68-00
ఎస్. కె. కె. బియ్యం	65-00 67-00
కొత్త సాంబర్లు	67-00 69-00
పాతసాంబర్లు	76-00 78-04
కుసుమ బియ్యం	60-00 61-00
పచ్చజొన్నలు	29-00 30-00
చట్టిజొన్నలు	33-00 34-56
తెల్లజొన్నలు	36-00 38-00
వనువు	114-00 119-00
కందులు పెద్దవి	40-75 44 25
కందులు చిన్నవి	36 00 37-00
మినుములు	50-25 51-00
సెనగలు	44 00 45-00
పెసలు	35-00 38.00
వులవలు	34-00 34 5
బెల్లం	26-00 35-00
మిరపకాయలు	85-00 120-00
చింతపండు	68-00 100-00
వుల్లిగడ్డ	40-00 44-00
యెల్లిగడ్డ	80 00 87-00
తెల్లనువ్వులు	97-00 100-00
ఆముదాలు	65-00 66-00
దనియాలు	6 00 70-00
కుసుమలు	44-00 46-00
యిలాతిపల్కు పెద్దది	115-00 118-00
యిలాతికాయసం॥కి	75-00 81-00
జన్సి గోధుమలు	54-00 59-00
శర్బతి గోధుమలు	46-00 50-00
పత్తిగింజలు	32-00 33-00
కందినవ్వు పెద్దది	57-00 60-00
కందినవ్వు చిన్నది	50-00 52-00
సెనగనవ్వు	53-00 54-00
మినుపనవ్వు	69-00 70-00
పెసరనవ్వు	51-00 52-00
పల్కునూనె 10 కిలో	20-12 20 25
కల్నిపిండి	23-25 23-50
అనుములు	41-0-0 42-- -0

ఈప్రకారము యీరోజు అయిన ధరలువార్తయించినాము. గిట్టినవరకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

కేప్ కనవరాల్ సెప్టెం 15

భూమిగుట్టూ రోదసిలో తిరిగేలా మానవుని పంపే ప్రయత్నంలో భాగముగా అమెరికా నేడు మెర్క్యురీ కాప్సుల్ గల కృత్రిమగోళాన్ని అంతరిక్షంలోకి పంపింది.

సహకార వ్యవసాయంపై రేడియో ప్రసారాలు

హైదరాబాదు, విజయవాడ రేడియో కేంద్రాల గ్రామస్థుల కార్యక్రమ సలహా సంఘం సిఫార్సులు

విజయవాడ, సెప్టెంబర్ 15

సహకార వ్యవసాయాన్ని గురించిన కార్యక్రమాలను ప్రసారం చేసేటప్పుడు ఆ పద్ధతియొక్క స్వచ్ఛంద పద్ధతికి ప్రాధాన్యం ఇవ్వాలని, ఆరోగ్యాదేశంయొక్క ఆహారోత్పత్తిని పెంపొందించడానికి చిన్న రైతులు పెద్ద పాత్రను వహించడానికి వీలవుతుందని ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ కేంద్రాలు గ్రామస్తుల కార్యక్రమసలహా సంఘం సిఫార్సు చేసింది. సహకార వ్యవసాయ విధానం శ్రోతలకు సమగ్రమైన ఆకర్షణీయమైన రూపంలో వివరించాలని కూడా సిఫార్సు చేసింది

ఈసలహాసంఘం ఆకాశవాణి హైదరాబాదు కేంద్రాధైరెక్టరు శ్రీ. జి. పి. ఎస్. నాయర్ అధ్యక్షత క్రింద మొన్నక్కడసమావేశమైనది జాతీయ సమైక్యత ఐకమత్యాలకు సంబంధించిన రేడియో కార్యక్రమాలలో మత సాహిత్యం ఉమ్మడి పౌరత్వం అర్థిక పురోభివృద్ధికి సంబంధించిన అంశాలను చేర్చాలని కూడా సిఫార్సు చేశారు.

బజారుధరల ప్రసారానికి ప్రస్తుతం కేటాయించిన వ్యవధిని తగ్గించరాదని గ్రామరేడియో గోష్ఠిల కార్యక్రమంలో గ్రామగ్రంథాలయాలు, గ్రామ మంచినీటి సరఫరా మిశ్రమాహారం మొదలైన అంశాలుకూడా చేరివుండాలని కూడా సూచించారు

వ్యవసాయ గోష్ఠుల ద్వితీయవార్షికోత్సవం నవంబరు 21- 23- 28 వ తేదీలలో జరుగుతుంది వ్యవసాయ గోష్ఠులనిర్వహణ వ్యవసాయశాస్త్రాల ప్రయోజనాలపై గోష్ఠి ఆనందర్భంలో ప్రసారమవుతాయి. ఆప్రాంతంలోని ఉత్తమ వ్యవసాయగోష్ఠికి బహుమతి కూడా ఇవ్వబడుతుంది ఒక కరపత్రం ప్రచురిస్తారు కొంతమంది బ్లాకుఅభివృద్ధి అధికారులు, ఇతర ఉద్యోగుల ఇష్టాగోష్ఠి సమావేశం ఏర్పాటు చేయబడుతుంది. ఈసమావేశానికి కేంద్రరాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు జగాక శ్రీ ప్రసాద్ శ్రీ ఎం. ఎస్. రాజలింగం శ్రీ ఎ. ఎస్, వాదమునిరెడ్డి శ్రీమతి కె. రామసుబ్బమ్మ ఎం.ఎల్. ఏలు హాజరైనారు.

— —

శ్రీ రామలింగేశ్వర భక్త సమాజము ఆధ్వర్యాన లాల్‌దర్వాజ బాలాగంజులో ఎంద్రప్రగడ వీరమ్మ దేవాలయములో ఈ నెల 4 వ తేదీ నుండి 23 వ తేదీవరకు గణపతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ప్రతిరోజు హరి కథలు, భజనలు, గాన సభలు ఉంటున్నాయి 17 వ తేదిఆదివారము రాత్రి 9-30 గంటలకు శ్రీ శిష్టి నరసింహారావు భాగవతార్ చే హరికథ చెప్పబడును.

వెండిబంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, సెప్టెంబర్ 15

బంగారము	144-25
అశోక్ చీపులు	144-50
నవరత్న్	95-00
వెండి 100 తు.	287-00
చిల్లర	2-40

ప్రకటన

ఇందుమూలమున తెలియపరచటమేమన ఒకటిన్నర సంవత్సరం క్రితము శ్రీ యం. కె. బాలయ్య కొడుకు రాములు కుందన్‌పల్లి, మేడిచల్ తాలూకా, హైద్రాబాద్ జిల్లా తనభార్య శ్రీమతి గండెమ్మను ఆమె తండ్రియగు శ్రీ గండయ్య వెంబడి మంగళసూత్రము తప్ప వెండి, బంగారము నగలు మరియు వస్త్రములు యివ్వకుండ రెండు జారములకొరకు పంపించెను. వివాహ సమయమందు శ్రీ గండయ్య తన కూతురుకి సుమారు ఏడు 7 తులముల బంగారపు నగలు (యితర వస్తువులు కాక) యిచ్చియుండెను. యిట్టి వస్తువులు కూడ పైరాములుగారి వద్దనే యున్నవి. కొన్ని వారముల తరువాత శ్రీ గండయ్య తమ కూతురుకి మొత్తము నగలు పెట్టి తీసుకపొమ్మని పైరాములుగారికి తెలిపెను. కాని, రెండవ వివాహము చేసుకొను ఉద్దేశముతో తన భార్యను చేపట్టుటకు నిరాకరించెను. యిప్పటికైన శ్రీ గండయ్య తన కూతురుని పంపుటకు సిద్ధముగా యున్నాడు, పైరాములుగారు వారము దినములలో నగలు తన భార్యకు యిచ్చి ఆమెను తీసుకవెళ్ళవలయునని కోరిక, లేనిచో మనోవర్తి మరియు నష్టపరిహారములకు వారే బాధ్యులగుదురు.

నర్మదలో బోటుమునిగి 13 మంది మృతి

ఇందోర్, సెప్టెం 15

నర్మదా నదిలో 4 మంది ఎక్కిన ఒక బోటు తల్లక్రిందులైన ప్రమాదమందు కనీసము 13 మంది చనిపోయారని నేడు ఇక్కడికి వార్త చేరింది.

హోషంగాబాద్ జిల్లా సిహోరీ తహసీల్‌లో సిమావార్ అను గ్రామానికి 40 మైళ్ళ ఎగువన నర్మదానదిలో యీ ప్రమాదము సంభవించింది. ఈ బోటులో ఉన్నవారిలో ఒకే ఒక్క ముదుసలిస్త్రీ ప్రతికి బయట పడింది. ఆమెను గ్రామస్తులు ఒడ్డుకు తీశారు. ఆమెయే యీ బోటు ప్రమాదము వార్తను పోలీసులకు తెలియజేయగలిగింది. మిగిలినవారి గతి ఏమైందో తనకు తెలియదని ఆమె తెలిపింది.

ఆమె ప్రకటన తప్ప ప్రమాదాన్ని గురించిన అధికార సమాచారమునేమీ తెలియరాలేదు.

తుది వేలం అమ్మకం

ఇసామియాబజార్, సుల్తాన్ బజార్లమధ్య జాఖబ్ దర్గావద్ద నెం. 8-3-543 గల సింగల్, 1-2 డబుల్ అంతస్తులుగల బంగ్లాలు వీటి స్థలవైశాల్యం (61) లోని అన్ని సౌకర్యములుగల వాటిని 17-9-61 ఆదివారం 10-00 గంటుది వేలం వేయబడును.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అండ్ ప్రభుత్వ ఆక్షనీర్స్

న్యూ ఇసామియాబజార్,

B. A. P. క్రాస్‌రోడ్.

ప్రకటన

బంగారమువంటి భూమి అమ్మకమునకు గలదు కొనేవారికి మంచిలాభ మొసంగును.

పెద్ద ఉప్పల్ వద్ద మూసీనదికి ప్రక్కన చిన్నయేట గడ్డ భూమి సంవత్సరమునకు రెండు పంటలు పండును. యీ భూమి ఎరువు ఆకు మున్నగునవి అవసరము లేక మంచి ఫలసాయము నిచ్చును. హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలోని ముదురు నీటి పారుదలగలదు. ఇట్టి భూమిపైన ఎవరికీ ఏమీ ఆక్షేపణలులేవు కొన్నవారికి వెంటనే భూమి స్వాధీన పరుచబడును. త్వరపడి అవకాశమును వినియోగించుకోండి.

ఇట్లు

హబీబ్ మొహమ్మద్ ఉమ్మర్

అమెరికన్ లైబ్రరీ ప్రక్కన

సంప్రదింపు వేళలు:

ఉ॥ 11-0 నుండి, సా॥ 4

అందముగా కనుపించుటకు.....

అనేకమైన అధునాతన రకములలో

టైరాన్ పర్స్, బుక్ పర్స్, టైలు, సాక్స్, బ్రాసరీలు, నైలాన్, కాటన్, పాప్లిన్.

రెడిమేడ్ డ్రెస్‌ల ధరించండి.

స్త్రీ, పురుషులు, పిల్లల అభిరుచులకు తగినవి

నేడే దర్శించండి

డ్రెస్‌ల్యాండ్

48, బషీర్‌బాగ్, గాంధి మెడికల్ కాలేజీ ఎదుట

(Bahar) హైద్రాబాద్ (ఆం.ప్ర)

పశువుల మంచిపోషణకు

ఎల్లప్పుడు ఉపయోగించండి.

రాకెట్ బ్రాండ్

తవుడు మరియు తవుడు చెక్కలు

హోల్ సేల్ మరియు ఎక్కువగా కావలసినవారు సంప్రదించండి:

హైదాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

మసరత్ మంజిల్, అబిడ్‌రోడ్, హైదాబాద్-(ఆం. ప్ర)

ఫోన్ నెం: 35774. గ్రామ్స్: రోలర్ ఫ్లోర్.

ప్రకటన

సికింద్రాబాదు, గంజు బజారులోనున్న, 1783, 1784, 1785 నెంబర్లు గల మూడు ఇండ్లున్ను, లాలాగుడి వీధిలో (పాన్ బజారు) నున్న 1555 నెంబరు గల ఒక ఇల్లున్ను, (అనగా, 1784 యింటి వెనుక) 1961 సం॥ రం. సెప్టెంబరు 17 వ తేది, ఆదివారం రోజున, వుదయం గం॥ 10 లకు వల్లిక్ హర్రాజు ద్వారా అమ్మబడును. వీటి రమారమి విస్తీర్ణము ఈ క్రింద నుదాహరింపబడుచున్నది: 1783 నెంబరు ఇల్లు 184 చ॥ గజములు, 1784 నెం॥రు ఇల్లు 62 చ॥ గజములు, 1785 నెం॥రు ఇల్లు 200 చ॥ గజములు, లాలాగుడి (పాన్ బజారు) వీధిలోనున్న 1555 నెం॥రు ఇల్లు రమారమి 48 చ॥ గజములు. అధిక మొత్తమునకు పాడువారు. వారిపేర హర్రాజు అయిన తక్షణం, ఆ మొత్తములో వాల్లవభాగం ఈ క్రింద దస్తఖతు గల వారికి చెల్లించి, మిగిలిన మొత్తము హర్రాజు అయిన 15 రోజులలోగా చెల్లించవలసి యుండును. హర్రాజు తస్సీయా, సికింద్రాబాదులో నున్న, హైదరాబాద్, సిటీ సివిల్ కోర్టు, ఛీఫ్ జడ్జివారి, తుదితీర్పుయమును పొందవలయును. కొన్నవారు రిజిష్టరు, మిగతా అన్ని ఖర్చులు భరించుకోవలెను,

ఎ. వి. రామానుజం. (అడ్వొకేట్)

కమీషనర్, సికింద్రాబాదులో నున్న, హైదరాబాదు సిటీ సివిల్ కోర్టు ఛీఫ్ జడ్జివారి

మిసల్ O. S నంబరు 31 ఆఫ్ 45.

6 వ సంయుక్త వారం!



తా॥ కాంతారావు, * కృష్ణకుమారి, * రాజనాల, బాలకృష్ణ, * ముక్కామల, * సత్యనారాయణ,

దీపక్ హైద్రాబాద్ చిత్రా సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15 మరియు 9-30 గం॥

మార్కండేయ- వరంగల్.

తదుపరి మార్పు: ప్రభాత్ నిజామాబాద్. వెంకటలక్ష్మి ఖమ్మం. తీరందాజ్ కరీంనగర్.

—పూర్ణా విడుదల.

నేడు 3-30 కు గొప్ప విడుదల.

మహత్తర సాహస కృత్యములు గల చరిత్రం..... మొలాక్ గుహలలో భయంకరమైన యుద్ధములచూచి ఆనందించండి..... ఏనుగుల సయితము చంపగలిగిన క్రూరజంతువు.

అమెరికన్ ఇంటర్ నేషనల్ పిక్చర్స్ సమర్పించు:

గొలియాత్ & ది డ్రాగన్

(కలర్ స్కోప్)

తా॥ మార్క్ ఫారెస్టు, బ్రాడరిక్, కాఫర్డ్, ఎలినోరారఫో మరియు వేలాది నటులు గలరు.

దర్శకత్వం: విటోరియో కొటాఫవి. సంగీతం: లేబాక్‌స్టర్.

టివోలి- సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30 మరియు 9 30

—జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd. at the Golkonda Printing Press Hyderabad A. P.

భారతీయ ఇతిహాస గాథా చిత్రము విడుదల చేయబడుచున్నది.

భక్తి పారవశ్యముగల నట బృందముతో తయారు చేయబడినది.

వాల్మీకి మహామునిచే రచింపబడిన పుణ్యగాథ చిత్రరూపమున ప్రదర్శింప బడుచున్నది.

సంపూర్ణ రామాయణం

గేవాకలర్ లో బసంత్ వాడియా బ్రదర్స్ నిర్మాణం.

నిర్మాత: హోమి వాడియా.

దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ. సంగీతం: వసంత్ దేశాయ్. కళ: కానూ దేశాయ్.

ఒకే పర్యాయం:- బసంత్ & ? ? ?

హైద్రాబాద్ ఫోన్: 34472. సికింద్రాబాద్.

22-9-61 శుక్రవారమునుండి ప్రారంభం.

—చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.